PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 89 | 15 బుధవారం జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## ముంబయిలో పవన్ కళ్యాణ్‌ను పరామర్శించిన మంత్రి కందుల దుర్గేష్

- పవన్ కళ్యాణ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మంత్రి
- త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్ష

**అమరావతి, జులై 14 (ప్రజా సీమ):**



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ముంబయిలో పరామర్శిం చారు. ఇటీవల కుడి భుజానికి శస్త్రచికిత్స చేయించుకుని ముంబయిలోని కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆస్పత్రిలో కోలుకు ంటున్న డిప్యూటీ సీఎంను మంత్రి దుర్గేష్ స్వయంగా కలిసి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చాలా వేగంగా కోలుకుంటున్నారని, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరలోనే మళ్లీ ప్రజాక్షేత్రంలోకి వస్తారని ఆకాంక్షించారు. వైద్యుల సూచనల మేరకు ఆయనకు ప్రస్తుతం తగిన విశ్రాంతి అవసరమని, ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరినట్లు మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న సమయంలోనూ నిరంతరం ప్రజాసేవ గురించే తపించడం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పట్టుదలకు నిదర్శనమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ క్షేత్రస్థాయి బలోపేతానికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన అందించిన దిశానిర్దేశం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, డిప్యూటీ సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆయన పార్టీ నిర్మాణంపై చూపిస్తున్న అంకితభావాన్ని మంత్రి దుర్గేష్ కొనియాడారు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన వారిలో మంత్రి దుర్గేష్ తో పాటు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ (ఏపీఎంఎస్ఐడీసీ), చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు.

## 201 కుటుంబాల వందేళ్ల సమస్యకు పరిష్కారం

- పుల్లడిగుంట గ్రామ ప్రజలకు తీపి కబురు
- నిషేధిత జాబితాలో ఉన్న ఇళ్ల స్థలాలకు పూర్తి హక్కులు
- శెట్టిపల్లి, వట్టిచెరుకూరు, కుంగుంది బాటలో పుల్లడిగుంట
- మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి, జులై 14(ప్రజా సీమ)**

దీర్ఘకాలికంగా నిషేధిత జాబితాలో ఉండి హక్కులకు నోచుకొని గ్రామాలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు అందిస్తోంది. తాజాగా వందేళ్ల నుండి నిషేధిత జాబితాలటు కూటమి ప్రభుత్వం అధికారంలోకి ఆయన ఆదేశాల మేరకు అధికారులతో గ్రామ రికార్డులను పరిశీలించారు. వందేళ్ల నుండి అక్కడ ప్రజలు ఇళ్లు నిర్మించుకొని ఉంటున్నారని, 8.51 ఎకరాల్లో ఇళ్లు, అంతర్గత రోడ్లు నిర్మించి ఉన్నాయని రీ సర్వేలో తేలిందని నిర్ధారించారు.

## ఓటర్ల జాబితా సవరణ సర్ గడువు

# పొడగింపు


- 24 వరకు పొడిగిస్తూ ఇసి ఆదేశాలు

**అమరావతి,జూలై14(ప్రజా సీమ)**

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణషెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం సవరించింది. సర్ గడువును ఈనెల 24 వరకూ పొడిగిస్తూ ఆదేశాలు జారీ చేసింది. 2026 జులై 1ను అర్హత తేదీగా నిర్ణయించి సవరణ పక్రియను కొనసాగించనున్నట్లు వెల్లడించింది. సవరించిన షెడ్యూల్‌ను రాష్ట్రంలోని అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఎన్నికల అధికారులను ఈసీ ఆదేశించింది. సవరించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 15 నుంచి జులై 24 వరకు బూత్ స్థాయి అధికారులు బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. ఇదే గడువులో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, పునర్వ్యవస్థీకరణ పక్రియను కూడా పూర్తి చేయనున్నారు. అనంతరం జులై 31న ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రచురించనున్నారు. ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించనున్నారు. అందిన దరఖాస్తులు, అభ్యంతరాలను సెప్టెంబర్ 28లోగా పరిశీలించి పరిష్కరించాల్సి ఉంటుంది. అనంతరం అక్టోబర్ 3, 2026న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం అధికారికంగా ప్రచురించనుంది. ఈ షెడ్యూల్ ప్రకారం ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు, చిరునామా సవరణలు వంటి పక్రియలు నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.








## వియత్నాం నుంచి ముగ్గురి డెడ్ బాడీల రాక

- శంషాబాద్‌లో ప్రత్యే అంబులెన్స్‌ల ద్వారా తరలింపు
- ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**అమరావతి,జూలై14(ప్రజా సీమ):**

వియత్నాంలో జరిగిన పడవ ప్రమాదంలో మృతిచెందిన ఆంధ్ర ప్రదేశ్‌కు చెందిన ముగ్గురి మృత దేహాలు మంగళవారం ఉదయం 7:30 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం కార్గో టెర్మినల్‌కు చేరుకున్నాయి. మృతుల్లో కడప జిల్లాకు చెందిన శ్రీధర్, మచిలీ పట్నానికి చెందిన జయశ్రీ, హిందూ పురానికి చెందిన రవితేజ ఉన్నారు. మృతదేహాలను భారత్‌కు తీసుకు రావడానికి అవసరమైన అన్ని చట్టప రమైన పక్రియలను ముంబైలో పూర్తి చేసిన తర్వాత కుటుంబసభ్యులకు అధి కారులు నేరుగా అప్పగించారు. అనంతరం శంషాబాద్ విమా నాశ్రయం నుంచి వారి స్వస్థలాలకు తరలించే ఏర్పాట్లు చేశారు. ఏపీ మంత్రి కొండపల్లి శ్రీని స్వయ ంగా పర్యవేక్షించారు. హైదరా బాద్ నుంచి కడప, మచిలీపట్నం, హిం దూపురం ప్రాంతాలకు మృ తదేహా లను తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత అంబులెన్స్ సదుపాయం కల్పించింది.

## తిరుమలలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

- సుగంధ ద్రవ్యాలతో ఆలయశుద్ది నిర్వహణ

**తిరుమల,జూలై14((ప్రజా సీమ):**

తిరుమల శ్రీవారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది. 17న సాలకట్ల ఆణివార ఆస్థానం పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమంజనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రం చేశారు. స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పి ఉంచి, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేశారు. ...మిగతా 2 లో...

## బిజినెస్ రూల్స్‌లో సంస్కరణలు...

- క్రౌడ్ సోర్సింగ్ ద్వారా ఫిర్యాదుల సమాచారం
- ఫైళ్ల క్లియరెన్స్ పేరిట అభివృద్ధి ఆలస్యం కాకూడదు
- అవకాశాలు అందిపుచ్చుకునేలా నిబంధనల్లో వెసులుబాటు
- 2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 20 శాతం వృద్ధి నమోదు
- ఆర్టీజీఎస్ సమీక్షలో దిశానిర్దేశం చేసిన సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి, జూలై 14 (ప్రజా సీమ):**

ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ అనుసంధానం ద్వారా అవసరం లేని బిజినెస్ రూల్స్‌ను సంస్కరించుకోవాల్సి ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. బిజినెస్ రూల్స్ రీ డ్రాఫ్ట్ చేసేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేసి సంస్కరణలు తీసుకురావాలని సీఎం నిర్దేశించారు. సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్సు కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖలు అందిస్తున్న పౌరసేవలు, రాష్ట్రంలో యూరియా లభ్యతపై ముఖ్యమంత్రి సమీక్షించారు. దేవాదాయ, రహదారులు భవనాలు, ఏపీఎస్ఆర్టీసీ, రవాణా,అగ్నిమాపక, వ్యవసాయ శాఖలు అందిస్తున్న వివిధ సేవలు, ప్రజల నుంచి వ్యక్తం అవుతున్న సంతృప్త స్థాయిపై సీఎం సూచనలు జారీ చేశారు. ప్రోయాక్టివ్ గవర్నెన్సు అందించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వ శాఖల్లో ఉన్నతాధికారులు సరైన నాయకత్వం అందిస్తేనే చిట్టచివరి వ్యక్తి వరకూ పాలనా ఫలితాలు అందుతాయని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలతో మెరుగైన ఫలితాలు అందేలా నిర్ణయాలు ఉండాలని సీఎం సూచించారు. దేవాదాయశాఖలో ప్రసాదాల నాణ్యతతో పాటు ఆధ్యాత్మికతను మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాల్లో విస్తృతమైన పొటెన్షియల్ ఉందని .. సరైన ప్రణాళిక ద్వారా వీటిని గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని సూచనలు ఇచ్చారు. ఈ దేవాలయాలను ఆనుకుని ఆర్థిక కార్యకలాపాలు విస్తృతంగా పెరగాలన్నారు. ...మిగతా 2 లో...

## పన్ను తగ్గింపుపై కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞత సభ.



**విజయవాడ, జులై 14 (ప్రజా సీమ)**

గత ప్రభుత్వాలు చేయలేని పనిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సునాయాసంగా చేసి చూపించారు అన్నారు అసోసియేషన్ ప్రతినిధులు. ఈ మినహాయిపులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ఏపీ ప్రైవేట్ బస్సు అసోసియేషన్ నూతన లోగోను ఆవిష్కరించిన మంత్రి. అంతరాష్ట్ర బస్సుల పన్ను 4,000గా ఉన్న పన్నును 2, 500వరకు తగ్గింపుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ బస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని సృజన కళ్యాణ అవెన్యూ లో ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రవాణా రంగ అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం. ప్రైవేట్ బస్సుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అని అన్నారు. ...మిగతా 2 లో...

**కూటమి ప్రభుత్వ హయాంలో పన్ను మినహాయింపు పై హర్షం**

**పన్ను మినహాయిపులో మంత్రి రాంప్రసాద్ రెడ్డి కృషి ఎనలేనిది.**

ప్రజాసీమ

# బిజినెస్ రూల్స్‌లో సంస్కరణలు...

మొదటిపేజీ తరువాయి

పర్యాటక కార్యకలాపాలు పెరిగేందుకు కూడా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ఇక నుంచి అన్ని ఫిర్యాదులకు సంబంధించి క్రౌడ్ సోర్సింగ్ ద్వారా సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ప్రతీ అర్జీదారుకూ తగిన సమాధానం కూడా ఇవ్వాలని సీఎం సూచించారు. అగ్నిమాపక శాఖలో సేవల ప్రమాణాల్ని పెంచాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో యూరియా సరఫరాపై రైతు సంఘాలు, ఆర్ఎస్‌కేల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని... యూరియా దుర్వినియోగం కాకుండా చూడాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

### మానవీయ కోణంలో అర్జీల పరిష్కారం

క్షేత్రస్థాయిలో ఉద్యోగులు, అధికారులు తప్పు చేస్తే ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని.. దీన్ని దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. అన్ని బస్టాండ్‌లలోనూ ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపర్చాలన్నారు. బస్సులు ఖచ్చితమైన సమయానికి వచ్చే అంశంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో అవకాశాలను అందిపుచ్చుకోవాలని సీఎం సూచించారు. గత పాలనలో రాజకీయ కక్షతో కొందరి భూముల్ని 22ఏ కింద పెట్టి వివాదంలోకి నెట్టారన్నారు. ఇప్పటికి 27 లక్షల మందికి పట్టాదారు పాసుపుస్తకాలు అందించామని, ఇంకా 72 లక్షల మందికి జారీ చేయాల్సి ఉందన్నారు. శెట్టిపల్లి భూ వివాదాన్ని పరిష్కరించటం ద్వారా రైతుల సమస్యలు తీరటంతో పాటు 900 కోట్ల విలువైన భూమి ప్రభుత్వానికి వచ్చిందన్నారు. ఇలాంటి అవకాశాలనే అన్ లాక్ చేయాల్సి ఉందని సీఎం అధికారులకు సూచించారు. పీజీఆర్ఎస్‌తో పాటు వివిధ రకాలుగా వచ్చే ప్రతీ అర్జీ, ఫిర్యాదునూ మానవతా కోణంతో పరిష్కరించాలని సీఎం సూచించారు. ఆర్థిక, ఆర్థికేతర అంశాలతో పాటు వ్యక్తిగత, సామాజిక అంశాల్లో వచ్చే ఫిర్యాదులపై తగిన నిర్ణయాలు వేగంగా తీసుకోవాలన్నారు. రొటీన్‌గా ఉండే ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని అప్పుడే ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతుందని అన్నారు. గ్రీవెన్స్‌ల పరిష్కారం ఆధారంగా ఫిర్యాదులు తగ్గుతున్నాయా లేక పెరుగుతున్నాయో విశ్లేషించాలన్నారు. సమస్యలు పరిష్కారం అయితే ఫిర్యాదుల సంఖ్య తగ్గుతుందన్నారు. ఆర్టీజీఎస్ రూపొందించిన గవర్నెన్స్ దట్ నెవర్ స్లీప్స్ మాసపత్రికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సమీక్షకు మంత్రి పార్థసారధి వర్చువల్‌గా, ఆర్టీజీఎస్ నుంచి సీఎస్ సాయి ప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# పన్ను తగ్గింపుపై కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞత సభ.

మొదటిపేజీ తరువాయి

మంత్రి మాట్లాడుతూ, రవాణా రంగ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించామని తెలిపారు. రవాణా భద్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, రవాణా రంగంలో ఉన్న ప్రతి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రైవేట్ ఆపరేటర్లకు బివోటి విధానంలో టెర్మినల్ ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత టూరిస్ట్ బస్సుల పన్ను మినహాయింపు నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వెనుక మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ, నిరంతర కృషి ఎనలేనిదని కొనియాడారు. గత ప్రభుత్వాలు చేయలేని పనిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సునాయాసంగా చేసి చూపించారని అభినందించారు. అనంతరం మంత్రి ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ బస్సు అసోసియేషన్ నూతన లోగోను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గౌతమ్ కిరణ్, ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు

## వ్యవసాయాధికారి శ్రీహరి హత్య కేసు ప్రధాన నిందితుడు హరికృష్ణ కుటుంబంతో ఆత్మహత్య

ఒంగోలు,జూలై14 (ప్రజా సీమ)

ప్రకాశం జిల్లా వ్యవసాయ అధికారి శ్రీహరి హత్య కేసులో సంచలన పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న హరికృష్ణ, తన కుటుంబంతో కలిసి సింగరాయకొండ వద్ద రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది. ఈ ఘటనలో హరికృష్ణ, అతని భార్యతో పాటు ఇద్దరు చిన్నారులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న రైల్వే, స్థానిక పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. నలుగురి మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు సాగిస్తున్నారు. పోలీసుల ప్రాథమిక విచారణలో.. ఆస్తి కోసం హరికృష్ణ తన సొంత బావ అయిన వ్యవసాయ అధికారి శ్రీహరిని హత్య చేసినట్లు వెల్లడైంది. ఈ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన హరికృష్ణ కుటుంబంతో కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు అనుమానిస్తున్నారు. కాగా.. ఈ కేసు దర్యాప్తులో నిర్లక్ష్యంగా వ్యవహరించిన బుచ్చిరెడ్డిపాలెం సీఐ, ఎస్ఐలను నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల సస్పెండ్ చేశారు. అలాగే బుచ్చిరెడ్డిపాలెం పోలీస్ స్టేషన్‌కు చెందిన 23 మంది సిబ్బందిపై బదిలీ వేటు వేశారు. జూన్ 15న బుచ్చిరెడ్డిపాళెం మండల వ్యవసాయాధికారి శ్రీహరిని తన బావమరిది హరికృష్ణ కారులో పెంచలకోనకు తీసుకెళ్లారు. తిరిగి వస్తుండగా మార్గమధ్యలో శ్రీహరి మృతిచెందారు. గుండెపోటుతో చనిపోయినట్లు చిత్రీకరించారు. ఆయన శరీరంపై గాయాలున్నట్లు మృతుడి బంధువులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ మాతంగి శ్రీనివాసరావు పరిశీలించి వెళ్లిపోయారు. కేసు నమోదుగానీ, అనుమానితులను విచారించడంగానీ చేయలేదు. తన భర్త హత్యకు గురయ్యారని శ్రీహరి భార్య లావణ్య పీజీఆర్ఎస్‌లో జులై 6న ఫిర్యాదుచేశారు. దీనిపై ఎస్పీ అజిత.. విచారణ చేయాలని డీఎస్పీ ఘట్టమనేని శ్రీనివాసరావును ఆదేశించారు. కుక్కలను చంపే ఇంజెక్షన్లు ఇచ్చి బావమరిది హరికృష్ణ.. ఆస్తికోసం శ్రీహరిని చంపేసినట్లు దర్యాప్తులో వెలుగు చూసింది. ఇదే కేసులో పోలీసుల నిర్లక్ష్యంపై బుచ్చిరెడ్డిపాళెం పీఎస్‌లోని సిబ్బంది 23 మందినీ ఒకేసారి జిల్లా ఎస్పీ బదిలీ చేశారు. సీఐను గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి వీఆర్‌కు పంపిస్తూ ఆదేశాలిచ్చారు.

## 17 ఏళ్ల బాలుడి శ్వాసనాళంలో నాలుగేళ్లుగా ఇరుక్కున్న ఆట వస్తువు (విజిల్/Whistle)ను బ్రోంకోస్కోపీ ద్వారా విజయవంతంగా తొలగించిన మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు.

(ప్రజా సీమ)

పదేపదే తగ్గని న్యుమోనియా, దగ్గు, జ్వరంతో బాధపడుతున్న బాలుడికి అసలు కారణం శ్వాసనాళంలో ఇరుక్కున్న విజిల్‌గా గుర్తింపు. పలు ఆసుపత్రుల్లో చికిత్స, యాంటీబయాటిక్స్ తీసుకున్నప్పటికీ సమస్య తగ్గకపోవడంతో యశోదా వైద్యులను ఆశ్రయించిన కుటుంబం. అధునాతన ఫ్లెక్సిబుల్ బ్రోంకోస్కోపీ ద్వారా ఓపెన్ సర్జరీ అవసరం లేకుండానే విజిల్‌ను తొలగించిన వైద్య బృందం. శ్వాసనాళంలో పేరుకుపోయిన కఫం, చీమును తొలగించి, క్రయో ప్రోబ్‌తో గ్రాన్యులేషన్ టిష్యూను కూడా తొలగించిన నిపుణులు. చికిత్స అనంతరం బాలుడికి దగ్గు, శ్వాస ఇబ్బందులు పూర్తిగా తగ్గి, న్యుమోనియా పునరావృతం కాలేదని వైద్యుల వెల్లడి. ఫాలో అప్‌లో ఊపిరితిత్తుల పనితీరు గణనీయంగా మెరుగుపడినట్లు ఛాతీ ఇమేజింగ్‌లో నిర్ధారణ. పిల్లలు, కౌమార వయస్సులో పదేపదే న్యుమోనియా వస్తే శ్వాసనాళంలో ఫారిన్ బాడీ ఉండే అవకాశాన్ని పరిశీలించాలని డా. యుగంధర్ భట్టు సూచన. జనరల్ అనస్థీషియా కింద సురక్షితంగా బ్రోంకోస్కోపీ నిర్వహించిన అనస్థీషియాలజీ బృందం. క్లిష్ట శ్వాసనాళ వ్యాధుల్లో ఇంటర్వెన్షనల్ పల్మనాలజీ, అనస్థీషియా, క్రిటికల్ కేర్ సమన్వయం కీలకమని డా. కలాధర్ అభిప్రాయం. అత్యాధునిక బ్రోంకోస్కోపీ సాంకేతికతతో పెద్ద శస్త్రచికిత్స అవసరం లేకుండానే చికిత్స అందిస్తున్నామని యశోదా ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. నిరంతర దగ్గు, పదేపదే న్యుమోనియా, శ్వాస సమస్యలు ఉంటే ఆలస్యం చేయకుండా నిపుణులను సంప్రదించాలని వైద్యుల సూచన.




# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ఓబీ కాంట్రాక్ట్ కార్మికుల వినతి

-సింగరేణిలో సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.

-ఓబీ వోల్వో డ్రైవర్స్, హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి.

(ప్రజా సీమ)

సింగరేణిలో పనిచేస్తున్న ఓబీ కాంట్రాక్ట్ వాల్వో డ్రైవర్లు,హెల్పర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కేంద్ర బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి కార్మికులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల ఆయన పర్యటన సందర్భంగా ముస్త్యాల గ్రామం వద్ద కార్మికులు నేరుగా కలిసి తమ సమస్యలను వివరించారు.వినతిపత్రంలో ప్రధానంగా ఓబీ కాంట్రాక్ట్ వోల్వో డ్రైవర్లు,హెల్పర్లకు చాలా ఏళ్లుగా వేతనాల్లో తీవ్ర అసమానతలు కొనసాగుతున్నాయని,కోల్ ఇండియా పరిధిలో నడిచే ఓసిపిలలో 26 పనిదినాలకు 36 వేలు ఇస్తుండగా సింగరేణిలో మాత్రం 26 రోజుల పనిదినానికి 22,800 ఇస్తున్నారని దాని ద్వారా 13210 రూపాయలు నష్టపోతున్నామని పేర్కొన్నారు.ఒకే విధమైన పని చేస్తున్నప్పటికీ మన తెలంగాణ లో సింగరేణి శాశ్వత ఉద్యోగులతో పోలిస్తే కాంట్రాక్ట్ కార్మికులకు తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కోల్ మైనింగ్ ఉన్న రాష్ట్రాలలో హై పవర్ కమిటీ వేతనాలు అమలవుతున్నాయని మన తెలంగాణలో మాత్రం హై పవర్ కమిటీ వేతనాలు అమలు కావడం లేదని,హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలని కోరడం జరిగింది.సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను పరిరక్షించేలా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరారు.అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఈఎస్ఐ,వేతన చిట్టిల ఇతర చట్టబద్ధమైన సంక్షేమ సౌకర్యాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.వేతనాల విషయంలో నెలకొన్న వ్యత్యాసాలను తొలగించి న్యాయం చేయాలని,కార్మికుల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కార్మికుల సమస్యలను పరిశీలించి,చట్టపరంగా సాధ్యమైన మేరకు పరిష్కారానికి చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ



ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు.ఈ కార్యక్రమంలో రామగుండం అర్జీ వన్,అర్జీ టు,అర్జీ త్రి ఓబీ కంపెనీల వాల్వో డ్రైవర్స్ హెల్పర్స్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 201 కుటుంబాల వందేళ్ల సమస్యకు పరిష్కారం

మొదటిపేజీ తరువాయి

ఈ ఇళ్లకు పక్కనే ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రామలయం, మజిద్ కూడా ఉంది. వీటితోపాటు ఎకరం 27 సెంట్లు ఖాళీ భూమి కూడా ఉంది. జిల్లా అధికారుల నుండి వచ్చిన నివేదిక ఆధారంగా తోపు పోరంబోకుగా ఉన్న భూమిని గ్రామ ప్రాంతంగా మార్చాలని, ఖాళీ స్థలాన్ని ప్రభుత్వ స్థలంగా పేర్కొనాలని, ఇళ్ల స్థలాలు ఉన్న 8.51 ఎకరాలను నిషిధిత జాబితా నుండి తొలగించాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది. అదే విధంగా పక్కనే ఉన్న ఎకరం 27 సెంట్లను ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ, ఈ స్థలం తోపాటు ప్రభుత్వ ఉర్దూ పాఠశాల, రామలయం, మజీద్ స్థలాలను నిషేధిత జాబితాలో ఉంచాలని కోరుతూ రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రతిపాదనలు పంపగా అనుమతి లభించింది. దీంతో పుల్లడిగుంట వందేళ్ల సమస్యకు పరిష్కారం చూపుతూ ఒకటి, రెండు రోజుల్లో ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

### మున్ముందు మరిన్ని దీర్ఘకాలిక రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

దీర్ఘకాలికంగా పెడింగ్ లో ఉండి హక్కులకు నోచుకొని గ్రామలకు విముక్తి కల్గించేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. తిరుపతి జిల్లా శెట్టి పల్లి గ్రామంలో దశాబ్దాల కాలం నుండి హక్కుల్లేక ఇబ్బందులు పడుతున్న రెండు వేలమంది సమస్యను పరిష్కరించి వారి జీవితాల్లో వెలుగు నింపామన్నారు. అదే విధంగా బ్రిటీష్ అధికారుల చేసిన పొరపాటు కారణంగా 120 ఏళ్ల నుండి నిషేధిత జాబితాలో ఉన్న మండల కేంద్రమైన వట్టి చెరుకూరులోని 5వేల మంది ప్రజలకు వారి ఆస్తులపై హక్కులు కల్పించామన్నారు. ఆ తర్వాత కుప్పం నియోజకవర్గంలోకి కుంగుంది గ్రామంలో 61 ఏళ్ల భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపి 322 మంది పేదలకు డికేటీ పట్టాలను అందజేశామన్నారు. వ్యక్తులకు కాకుండా సమూహంగా ఒకే రకమైన సమస్య ఎదుర్కొంటున్న వారికి హక్కులు కల్పించేందుకు రెవెన్యూ శాఖ విశేషంగా కృషి చేస్తోందని, మున్ముందు ఇలాంటి సమస్యలున్న గ్రామాలకు విముక్తి కల్పిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.



# నెలవారీ ఆర్థిక నివేదికతో దేశంలోనే సరికొత్త పరిపాలనా విధానం

అమరావతి, జులై 14 (ప్రజా సీమ)

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్రం ఇప్పటి వరకు అమలు చేయని సరికొత్త పరిపాలనా విధానానికి నాంది పలికిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి తెలిపారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా ఆర్థిక నివేదికలు వార్షిక ప్రాతిపదికన మాత్రమే రూపొందించే ఆనవాయితీ ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ప్రతి నెలా “నెలవారీ ఆర్థిక నివేదిక (ఓనీనిబిష్ట్రశ్రీఎ ఇఈనీనినీఎతిఇ ఖీవజూనీతీబి)” రూపొందించే వినూత్న విధానాన్ని ప్రారంభించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు.సోమవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ నెలవారీ ఆర్థిక నివేదిక ద్వారా రాష్ట్రంలోని అన్ని శాఖల పనితీరు, ఆదాయ-వ్యయాలు, అభివృద్ధి సూచికలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, లక్ష్యాల పురోగతి, ప్రజలకు అందుతున్న సేవల ప్రభావం వంటి అంశాలను సమగ్రంగా సమీక్షించే అవకాశం లభిస్తుందని వివరించారు. ఇది కేవలం ఒక నివేదిక మాత్రమే కాకుండా, ప్రభుత్వ పరిపాలనకు దిశానిర్దేశం చేసే ప్రామాణిక పత్రంగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తన అపారమైన పరిపాలనా అనుభవాన్ని, ఆర్థిక అవగాహనను, భవిష్యత్ దృష్టిని సమన్వయం చేసి ఈ విధానానికి రూపకల్పన చేశారని మంత్రి కొనియాడారు. రాష్ట్ర పరిపాలనను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, ఫలితాల ఆధారంగా తీర్చిదిద్దేందుకు ఈ నివేదిక కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు.

# తిరుమలలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

మొదటిపేజీ తరువాయి

ఆ తరువాత స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు.ఈ సందర్భంగా అష్టదళపాదపద్మారాధన సేవను తితిదే రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో తితిదే జేఈవో డాక్టర్ ఏ.శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో లోకనాథం, పలువురు బోర్డు సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సంపాదకీయం

## ప్రహసనంగా మారిన సర్ ప్రక్రియ !

ఆధార్ సక్రమంగానే ఉంటోంది. పాన్ కార్డు సక్రమంగానే ఉంటోంది. గ్యాస్ కనెక్షన్ కూడా పక్కాగా ఉంటోంది. బ్యాంక్ అకౌంట్ కూడా పక్కాగానే ఉంటోంది. ఇంటినంబర్లు, చెల్లింపులు ఇలా చెప్పుకుంటూ పోతే అన్నీ పక్కాగా ఉంటున్నా..ఓటు మాత్రం పక్కాగా ఉండడం లేదు. ఎఐని అడిగితే ఎలా పక్కాగా చేయవచ్చో చెబుతుంది. ఆధునిక టెక్నాలజీ ఉపయోగిస్తే పక్కాగా ఓటరు కార్డు వస్తుంది. కానీ ఎన్నికల సంఘం, కేంద్రానికి ఇవేమీ పట్టడం లేదు. పర్మినెంట్ ఓటరు కార్డు నంబర్ ఉంటే ఓటు కోసం గందరగోళం పడాల్సిన అవసరం లేదు. ప్రజలు ఎవరికి వారు తమ ఓటును పక్కాగా ఉంచుకుంటారు. ఎవరైనా అడ్రస్ మారితే మార్చుకుంటారు. ఆధార్ విషయంలో ఇదే జరుగుతోంది. కానీ ఘనత వహించిన ఎన్నికల సంఘం మాత్ర దీనిని ఓ మాయగా తయారు చేసింది. చదువుకున్న వారికి సైతం అర్థం కాని ప్రక్రియగా చేశారు. టెక్నాలజీ ఇంతగా పెరిగినా ఉపయోగించుకోవడంలో ఎన్నికల సంఘం పూర్తిగా విఫలం అయ్యిందని చెప్పాలి. తాజాగా కొనసాగుతున్న సర్ ప్రక్రియ ఓ ప్రహసనంగా మారంది. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా సాగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ సర్ పక్రియ తీరు క్షేత్రస్థాయిలో ఘోరంగా తయారైంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు అందరికీ ఎన్యుమరేషన్ ఫామ్‌లు పంచేసి రికార్డు సృష్టించామని అధికారులు చెప్తున్న లెకలకు, క్షేత్రస్థాయిలో ఓటర్లు ఎదురొంటున్న వాస్తవ పరిస్థితులకు అస్సలు పొంతన కుదరడం లేదు. ఎన్యుమరేషన్ ఫామ్‌ల పంపిణీ దాదాపు వందశాతం పూర్తయినట్టు రికార్డుల్లో చూపిస్తున్న ప్రాంతాల్లో కూడా కనీసం బూత్ లెవల్ అధికారులు అంటే బీఎల్‌వోలు అడుగుపెట్టలేదని ఓటర్లు చెబుతున్నారు. కొందరైతే వారెలా ఉంటారో కూడా చూసి ఉండలేదంటున్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం సోమవారం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 99.98 శాతం మందికి ఎన్యుమరేషన్ ఫామ్‌ల పంపిణీ పూర్తయింది. 26 జిల్లాల్లో ఎన్యుమరేషన్ ఫామ్‌ల పంపిణీ వంద శాతం పూర్తి చేశామని అధికారులు కాగితాల్లో లెకలు చూపిస్తున్నారు. ఉన్నతాధికారుల సమీక్షల్లో శభాష్ అనిపించుకోవడానికి క్షేత్రస్థాయి సిబ్బంది చూపించిన ఈ అంకెల గారడీ ఇప్పుడు ఓటర్ల పాలిట శాపంగా మారింది. అధికారులు వంద శాతం పంపిణీ అని చెప్తుంటే.. నగర, పట్టణ ప్రాంతాల ఓటర్లు మాత్రం 'మా కాలనీ, మా ఇండ్లకు అసలు బీఎల్‌వోలు వచ్చిన దాఖలాలే లేవు. మాకు అందాల్సిన ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఎటు పోయాయని ప్రశ్నిస్తున్నారు. దీని బదులు ఏ మీసేవా సెంటర్‌లో పెట్టినా హాయిగా వెళ్లి సవరణలు చేసుకునే వారమని అంటున్నారు. ముఖ్యంగా హైదరాబాద్, దాని చుట్టుపకల ఉన్న గేటెడ్ కమ్యూనిటీలు, శివారు కాలనీల్లో చాలామందికి ఫామ్‌లు అందనే లేదు. అధికారులు ఇండ్ల వద్దకు వచ్చి వివరాలు సేకరించకుండానే, ఆఫీసుల్లో కూర్చొని ఫామ్‌ల పంపిణీ అయిపోయినట్టు టిక్ మార్కులు పెట్టేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిర్ణీత గడువులోగా పక్రియ పూర్తి చేయాలనే పైఅధికారుల ఒత్తిడికి భయపడి క్షేత్రస్థాయి సిబ్బంది తూతూమంత్రంగా పని కానిచ్చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. సర్ నిబంధనల ప్రకారం బీఎల్‌ఓలు మూడుసార్లు ఓటర్ల ఇళ్లకు వెళ్లాలన్న నియమం ఉన్నా కనీసం ఒక్కసారి కూడా క నిపించకుండానే పోతున్నారు. నగరాలు, పట్టణాల్లో ని అనేక కాలనీల్లో బిఎల్‌వోలు సందర్శించిన ప్రాంతాలు వేళ్లపై లెక్కపెట్టవచ్చు. ఒక్కసారి కూడా రాని ప్రాంతాలు వందల్లో ఉంటాయి. అయినా అంతా సజావుగా సాగుతోందని ఎన్నికల కమిషన్ గొప్పగా చెప్పుకుంటోది. ప్రజలందరి చేతుల్లో మొబైల్ ఫోన్లు ఉండి, సామాజిక మాధ్యమం నిఘా విస్తృతంగా ఉన్న నేపథ్యంలో బీఎల్‌ఓలు ఒక్కచోటే కూర్చొని ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తున్న దృశ్యాలు వందలు కనపడుతున్నాయి. ఇపూర్తిచేసిన ఫారాలను కూడా ఓటర్లే మళ్లీ బీఎల్‌ఓల వద్దకు వెళ్లి సమర్పించుకునే పరిస్థితే చాలా చోట్ల ఉంది. సర్ పక్రియ దరిద్రంగా సాగుతోందనడానికి ఇంతకన్నా నిదర్శనం అవసరం లేదు. గతంలో బెంగాల్ తదితర రాష్ట్రాల్లో ప్రజలు గగ్గోలు పెడుతుంటే ..ఇక్కడ ఉన్నవారికి అదో వింతగా అనిపించింది. కానీ ఇప్పుడు మనకు అనుభం కావడంతో అసలు ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రక్రియ ఇలాగే సాగితే తెలుగు రాష్ట్రాల్లో కనీసం 50 శాతం ఓట్లు గల్లంతు కావడం ఖాయం. ఆషామాషీగా ఒక వ్యక్తిని ఓటరుగా నమోదు చేయకూడదు. అలాగే తొలగించడం కూడా సరికాదు. ఆధార్ కార్డును ఓటరుగా గుర్తించేందుకు ఉపయోగ పడదని ఇప్పటికే ఇసి తేల్చి చెప్పింది. ఆధార్ కార్డు ప్రామాణికం కాదనే వాదన ఎంత లోపభూయిష్ఠమో అర్థం చేసుకోవాలి. నిజానికి ఓటు నమోదు, తొలగింపే ఓ ప్రహసనంగా మారడం విడ్డూరంగా ఉంది. పక్కాగా ఓటరు కార్డును తయారు చేయలేని దౌర్భాగ్యస్థితిలో ఎన్నికల సంఘం ఉంది. సరిహద్దులను దాటి దేశంలోకి అక్రమంగా ప్రవేశించినవాళ్లు ఆధార్ కార్డులు పొందివుంటే ..దానిని గుర్తించి ఏరివేయాలి. ఓటరు జాబితాలోచనిపోయిన వారితో పాటు రెండుచోట్ల ఓట్లున్న వారి పేర్లూ ఉన్నాయంటే అందుకు ఎన్నికల సంఘం సక్రమ నిర్వహా లోపమే కారణం. సరైన టెక్నాలజీని వాడడం లేదు. ఎన్నో ఐటి కంపెనీలు ఉన్నాయి. వారికి అప్పగిస్తే ఎలా ఓటు నమోదు చేయాలో, దానికి ఎలా పర్మినెంట్ నంబర్ ఉండాలో చెబుతారు. బిఎల్‌వోలు ఇంటింటికీ తిరగకుండా గ్రామస్థాయిలో పంచాయితీల సహకారం తీసుకోవాలి. పట్టణాల్లో వార్డుస్థాయి అధికారుల సహాయం తీసుకుంటే బాగుండేది. రకరకాల కారణాలతో కొరతలతో దాదాపు కోటిమంది 11 రకాల డాక్యుమెంట్లలో ఏదో ఒకదాన్ని సమర్పించి తమనితాము అసలైన ఓటర్లుగా నిరూపించుకోవాలి. ఈ తంతు మొత్తం తలనొప్పిగా ఉందే తప్ప సజావుగా ఓటను పదిలపర్చుకునేలా లేదు. ఇలాంటి తలనొప్పులను అధికారులు గుర్తించడం లేదు. అది ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం.

### ఉద్యోగుల నూతన ఆరోగ్య పథకానికి శాస్త్రీయ పద్ధతిన

# టారిఫ్ ను ఖరారు చేయాలి



## - పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి - తెలంగాణ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ తన్హా...

(ప్రజా సీమ)

తెలంగాణ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (TANHA) రాష్ట్ర అధ్యక్షులు డా. వడ్డిరాజు రాకేష్ ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం EHCT సీఈఓ శ్రీ హనుమంతు ఇతర ఉన్నతాధికారులను కలిసి హైదరాబాద్ లో మంగళవారం రోజున ప్రతిపాదిత నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం (EHS/EHCT)తో పాటు లబ్ధిదారులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నెట్‌వర్క్ ఆసుపత్రులు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించారు ప్రతిపాదిత కొత్త EHCT పథకంలో సవరించిన CGHS టారిఫ్‌లను అమలు చేయనున్న నేపథ్యంలో, ఆ టారిఫ్‌లు ప్రస్తుతం అమలులో ఉన్న ఆరోగ్యశ్రీ మరియు పాత జుసూ ప్యాకేజీల కంటే గణనీయంగా తక్కువగా ఉన్నందున, ఆ పథకం కింద వైద్య సేవలు అందించడం ఆర్థికంగా సాధ్యం కాదని TANHA సభ్య ఆసుపత్రులన్నీ ఏకగ్రీవంగా నిర్ణయించా యన్నారు సమావేశంలో గూచీనూ ఈ క్రింది ప్రధాన డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సవరించిన CGHS ప్యాకేజీలను యథాతథంగా అమలు చేయకుండా శాస్త్రీయ వ్యయ నిర్ధారణ (Scientific Costing Methodology) ఆధారంగా చికిత్స ప్యాకేజీ రేట్లను నిర్ణయించాలని గూచీనూ కోరారు వాస్తవ ఖర్చులకు అనుగుణంగా, ఆచరణ సాధ్యమైన ప్యాకేజీ రేట్లు ఖరారు చేయకపోతే నెట్‌వర్క్ ఆసుపత్రులు కొత్త పథకంలో సమర్థవంతంగా భాగస్వామ్యం కావడం కష్టమని స్పష్టం చేశారు.?వివిధ వైద్య విభాగాలకు చెందిన కనీసం 10 మంది ప్రతినిధులను పాలక మండలి (Governing Board)తో పాటు అన్ని కీలక కమిటీలలో సభ్యులుగా చేర్చాలని TANHA డిమాండ్ చేసింది. తద్వారా విధాన నిర్ణయాల్లో నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రత్యక్ష భాగస్వామ్యం కలిగి, సమస్యలను వెంటనే పరిష్కరించడంతో పాటు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులకు నిరంతరాయంగా నాణ్యమైన వైద్య సేవలు అందించవచ్చని పేర్కొన్నారు పాత EHSలో ఉన్న ప్రధాన లోపాలను దృష్టిలో ఉంచుకొని, కొత్త EHS/EHCTలో పారదర్శకమైన, సమర్థవంతమైన, నిర్దిష్ట కాలపరిమితితో కూడిన ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం వద్ద విజ్ఞప్తి చేశారు కొత్త EHS/EHCT అమలుకు ముందే పాత EHS కింద ఆసుపత్రులకు చెల్లించాల్సిన అన్ని పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని TANHA కోరింది. తద్వారా ఆసుపత్రులు ఆర్థిక ఇబ్బందులు లేకుండా నాణ్యమైన వైద్య సేవలను నిరంతరాయంగా అందించగలవని పేర్కొంది. ఈ అంశాలన్నింటిపై విస్తృతంగా చర్చ జరిగినప్పటికీ, ప్రభుత్వం లేదా సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి స్పష్టమైన హామీ లేదా నిర్ణయం వెలువడలేదు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా అందుతున్న వైద్య సేవల్లో సుమారు 70--80 శాతం సేవలను TANHA సభ్య ఆసుపత్రులే అందిస్తున్నాయి అని సంఘం గుర్తుచేసింది. కొత్త EHS/EHCT పథకాన్ని అమలు చేసే ముందు ఈ అంశాలను సానుకూలంగా పరిశీలించి, నెట్‌వర్క్ ఆసుపత్రులతో అర్థవంతమైన చర్చలు జరపాలని తెలంగాణ ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు మరియు సంబంధిత అన్ని వర్గాలకు TANHA విజ్ఞప్తి చేసింది. గత రెండు నెలలుగా ఈ సమస్యలను EHCT సీఈఓతో పాటు ఇతర ఉన్నత ఆరోగ్య శాఖ అధికారుల దృష్టికి పదేపదే తీసుకెళ్లినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని TANHA పేర్కొంది. అంతేకాకుండా, ఈ కీలక అంశాలపై చర్చించేందుకు ఉన్నతాధికారుల అపాయింట్‌మెంట్ కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. కొత్త EHS/EHCT అమలుకు ముందే ఆచరణ సాధ్యమైన, స్థిరమైన పరిష్కారానికి చేరుకునేందుకు సంబంధిత ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరింది. ఈ సమస్యలను అమలుకు ముందే పరిష్కరించడం కొత్త పథకం విజయానికి, దీర్ఘకాలిక స్థిరత్వానికి అత్యంత అవసరమని TANHA అభిప్రాయపడింది. లేనిపక్షంలో, పాత EHSలో ఎదురైన లోపాలు మళ్లీ పునరావృతమై, తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వారి పై ఆధారపడిన వారి కి నాణ్యమైన, అందుబాటులో ఉండే, స్థిరమైన వైద్య సేవలు అందించాలనే ప్రధాన లక్ష్యం దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరించింది. డా. వడ్డిరాజు రాకేష్ రాష్ట్ర అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

# 4వ ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్ చెస్ చాంపియన్షిప్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ...

## 18, 19 తేదీల్లో కరీంనగర్ వేదికగా పోటీలు

(ప్రజా సీమ)

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 18, 19 తేదీల్లో నిర్వహించనున్న 4వ ఆల్ ఇండియా ఓపెన్, జూనియర్ చెస్ చాంపియన్షిప్--2026 వాల్ పోస్టర్‌ను మంగళవారం జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వి. శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెస్ మేధో వికాసానికి దోహదపడే అత్యుత్తమ క్రీడ అని, ఇలాంటి జాతీయ స్థాయి టోర్నమెంట్ల నిర్వహణ ద్వారా జిల్లాలోని యువ క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే మంచి అవకాశం లభిస్తుందని అన్నారు. టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. టోర్నమెంట్ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్ మాట్లాడుతూ, రెండు రోజులపాటు జరిగే ఈ జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. విజేతలకు మొత్తం రూ. 1,25,000 నగదు బహుమతులు, ట్రోఫీలు, మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ముందస్తుగా తమ పేర్లు




నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు నాగరాజు, జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు సృజన్, రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలం ఐతోల్ గ్రామంలో జిల్లా ప్రత్యేక అధికారి

## బి. షఫియుల్లా విస్తృత పర్యటన.

(ప్రజా సీమ)




జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్‌తో కలిసి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పరిశీలన. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి. ఇళ్ల నిర్మాణంలో నాణ్యతకు రాజీ లేకుండా గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం. ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాల పూర్తి ప్రయోజనం అందేలా చర్యలు చేపట్టాలని సూచన. నిర్మాణంలో సమస్యలు ఉంటే అధికారులు వెంటనే పరిష్కరించాలని ఆదేశం. గ్రామ నర్సరీని సందర్శించి మొక్కల సంరక్షణపై అధికారులకు సూచనలు. వన మహోత్సవం విజయవంతం కావాలంటే నాటిన ప్రతి మొక్కను కాపాడాలని పిలుపు. మహిళా సంఘాల ఆధ్వర్యంలోని విద్యార్థుల యూనిఫాం తయారీ కేంద్రాన్ని పరిశీలించిన షఫియుల్లా. యూనిఫార్ల నాణ్యతను అభినందిస్తూ సకాలంలో విద్యార్థులకు అందించాలని సూచన. మహిళా సంఘాల ఉపాధి, ఆదాయ వృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని వెల్లడి. మహిళల ఆర్థిక సాధికారతే గ్రామీణాభివృద్ధికి బలమైన పునాదని షఫియుల్లా వ్యాఖ్య. మహిళలు చిన్న, కుటీర పరిశ్రమల్లో ముందుకు రావాలని ప్రోత్సాహం. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు ఆదేశం. ప్రజల సమస్యలను గ్రామాల్లోనే తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచన. జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ సూచన. ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణాభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశం. గ్రామస్థుల సమస్యలను నమోదు చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని అధికారుల హామీ.

ప్రజాసీమ

# శ్రీ శ్రీ శ్రీ మానసా దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు













## అమ్మవారి ఊరేగింపు పోటెత్తిన మహిళా

## భక్తులు పెద్ద ఎత్తున అన్నప్రసాదాలు వితరణ

సిద్ధవటం (ప్రజా సీమ )

శ్రీ శ్రీ శ్రీ మానస దేవి అమ్మవారి దర్శనానికి మహిళలు పోటెత్తారు, అమ్మవారికి కుంకుమార్చన, జలాభిషేకం, పంచామృత అభిషేకం, అగ్ని హోమం, వంటి విశేష పూజలు వైభవంగా జరిగాయి అమ్మవారి దర్శనానికి మహిళలు పోటెత్తారు సిద్ధవటం మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి కనుములో పల్లి సమీపాన వెలసిన శ్రీ శ్రీ శ్రీ మానసా దేవి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా అమ్మవారికి, జలాభిషేకం, కుంకుమార్చన అగ్ని హోమం పంచామృత అభిషేకాలు వంటి విశేష పూజలు వైభవంగా జరిగాయి ఆలయ పూజారి, శర్మ మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి కడప, ఒంటిమిట్ట, భాకరాపేట ,మాధవరం, నందలూరు, చిన్న చౌకు, గ్రామాల నుండి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మానసా దేవి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు ఆలయ ధర్మకర్త లక్ష్మయ్య భక్తులకు పెద్ద ఎత్తున అన్నప్రసాదాలు ఏర్పాటు చేశారని తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలు పిల్లలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# నాగవరం జెడ్పీ హైస్కూల్‌లో మహిళల భద్రతపై అవగాహన సదస్సు





## పాల్గొన్న రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు.

రైల్వే కోడూరు ( ప్రజాసీమ )

తిరుపతి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ ) మరియు రేణిగుంట డీఎస్పీ ఆదేశాల మేరకు, రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. శ్రీనివాసులు పర్యవేక్షణలో, చిట్వేల్ మండలంలోని నాగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీ హై స్కూల్ ) ప్రాంగణంలో మహిళల భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని చిట్వేల్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రైల్వే కోడూరు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి. శ్రీనివాసులు మాట్లాడుతూ, మహిళల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలు ఎలాంటి వేధింపులు, బెదిరింపులు, గృహ హింస, లైంగిక వేధింపులు లేదా ఇతర నేరాలకు గురైన వెంటనే భయపడకుండా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రతి మహిళ తన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, చట్టం మహిళలకు సంపూర్ణ రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ప్రస్తుతం సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు మరియు మహిళలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు పంపే లింకులు, వీడియో కాల్స్, ఓటీపీ లు, బ్యాంకు ఖాతా వివరాలు, ఎటిఎం పిన్ లు, పాస్‌వర్డు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ వెల్లడించరాదని హెచ్చరించారు. సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ తదితర మాధ్యమాలను బాధ్యతాయుతంగా వినియోగించాలని, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు, వ్యక్తిగత వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. అదేవిధంగా, యువత మరియు విద్యార్థులు గంజాయి, డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి వినియోగం ఆరోగ్యాన్ని, విద్యను, కుటుంబ జీవితాన్ని మరియు భవిష్యత్తును నాశనం చేస్తుందని తెలిపారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి సమాజాన్ని మత్తు పదార్థాల రహితంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు .మహిళలు ప్రయాణాల సమయంలో భద్రతా జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో ఒంటరిగా ప్రయాణించే సందర్భాల్లో కుటుంబ సభ్యులకు తమ ప్రయాణ వివరాలు తెలియజేయడం, వాహనం నంబర్‌ను నమోదు చేసుకోవడం, అవసరమైతే లైవ్ లొకేషన్‌ను షేర్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే 112 పోలీస్ ఎమర్జెన్సీ సర్వీస్, 181 మహిళల హెల్ప్‌లైన్ మరియు 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవాలని వివరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930కు ఫిర్యాదు చేయడం ద్వారా ఆర్థిక నష్టాన్ని నివారించే అవకాశం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు మంచి నడవడి, క్రమశిక్షణ, పరస్పర గౌరవ భావాన్ని అలవర్చుకోవాలని, మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యమని, యువత చెడు అలవాట్లు, మత్తు పదార్థాలు మరియు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్వేల్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ ఎస్. వినోద్ కుమార్ , మండల విద్యాశాఖ అధికారి (ఎం ఈ ఓ ) ఖాజా మొహినుద్దీన్, ఏపీఎం శ్రీమతి చంద్రకళ, మండల ప్రజారోగ్య ఉ విస్తరణ అధికారి (ఎంపీహెచ్ ఓ ) ధనలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సురేఖారాణి , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయులు మరియు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు రుచికరమైన,నాణ్యమైన భోజనం వడ్డించాలి

## - టిడిపి సీనియర్ నాయకులు సుకుమార్ బాబు సూచనలు

మదనపల్లె (ప్రజా సీమ)

: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోందని,ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన భోజనం వడ్డించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత,విశ్రాంత డీఎస్పి సుకుమార్ బాబు పేర్కొన్నారు.మంగళవారం పుంగనూరు పట్టణంలోని బసవరాజ పాఠశాలలో విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని ఆయన పరిశీలించారు.ఇందులో భాగంగా మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని విద్యార్థులను ఆరా తీయగా చాలా బాగుందని వారు తెలపడంతో హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పెద్దపీట వేస్తోందన్నారు.అందులో భాగంగా మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేస్తూ విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందిస్తోందన్నారు.మంత్రి నారా లోకేష్ బాబు విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని కొనియాడారు.త్వరలోనే విద్యార్థుల తల్లుల ఖాతాలోకి తల్లికి వందనం నిధులు జమ చేయబడతాయని ఆయన వెల్లడించారు.ఇందులో 24వ వార్డు అఫ్రోజ్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.అలాగే సర్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను ఆయన పరిశీలించారు.ఎన్నికల సంఘం ఈనెల 24వ తేదీ వరకు సర్ ప్రక్రియ గడువును పెంచిందని,కావున త్వరితగతిన 100 శాతం ఓటర్ల జాబితా సవరణను పూర్తిచేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అల్తాఫ్ బాషా,అఫ్రోజ్,జగదీష్ రాజు,బాబు,పుంగనూరు మున్సిపాలిటీ సూపర్వైజర్ ఆర్.ఐ నాగరాజు,బిఎల్వో ప్రసన్నలక్ష్మి,బిఎల్ఏ హరినాథ్ మరియు వివిధ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





# మిట్స్ యూనివర్సిటీకి సీఎస్ఐ హైదరాబాద్ నుంచి ప్రతిష్ఠాత్మక అవార్డులు

అంగళ్లు (ప్రజా సీమ)

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకు సీఎస్ఐ (కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా) హైదరాబాద్ చాప్టర్ నుంచి రెండు ప్రతిష్ఠాత్మక అవార్డులు లభించాయని వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన సీఎస్ఐ అనుబంధ కళాశాలలు, వారు ఆవిష్కరించిన నూతన సాంకేతిక పద్ధతులను గుర్తించి, ఉత్తమ సాంకేతిక ఆవిష్కరణలకు అవార్డులు ప్రకటించడం జరిగిందని, అందులో మిట్స్ యూనివర్సిటీకు బెస్ట్ ఎమర్జింగ్ స్టూడెంట్ బ్రాంచ్ అవార్డు మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. నిధ్యా కు "అవుట్‌స్టాండింగ్ సీఎస్ఐ ఫ్యాకల్టీ వాలంటీర్ (ఫిమేల్) అవార్డులు దక్కాయని ఆయన అన్నారు. వర్క్‌షాప్‌లు, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు, జాతీయ--అంతర్జాతీయ సదస్సులు, సాంకేతిక సెమినార్లు, విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న పోటీలు మరియు సామాజిక ప్రయోజనాల కోసం చేపడుతున్న కార్యక్రమాల ఫలితంగానే ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ అవార్డులు రావడానికి కృషిచేసిన అధ్యాపకులు మరియు విద్యార్థులను మిట్స్ ఫౌండర్ ఉ ఛాన్సలర్ డాక్టర్ యెన్.విజయ భాస్కర్ చౌదరి, ప్రో ఛాన్సలర్ యెన్.ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి యువరాజ్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, సి.ఎస్.ఈ విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి లు అభినందించారు.




# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే కఠిన చర్యలు

## మండల తాసిల్దార్ విజయ్ కుమార్

సిద్ధవటం ప్రజా సీమ



ప్రభుత్వ రెవెన్యూ భూములు కబ్జా పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని మండల తాసిల్దార్ విజయ్ కుమార్ హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రమైన సిద్ధవటం తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం తాసిల్దార్ మాట్లాడుతూ జ్యోతి రెవిన్యూ సర్వే నెంబర్ 143/1,143/3పొలంలో 4 ఎకరాల 80 సెంట్లు ప్రభుత్వ రెవిన్యూ పొలాన్ని కబ్జా చేసినట్టు మా దృష్టికి ఫిర్యాదులు వచ్చాయని అటువంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకొని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు, సిద్ధవటం మండలంలో ప్రభుత్వ డీకేటీ పొలాలు ఇళ్ల పట్టాలు , ప్రభుత్వ ఆస్తులు కబ్జాకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు

ప్రజాసీమ

## బిటి డిగ్రీ కళాశాల అభివృద్ధికి బాటలు వేయండి

### - కళాశాల ప్రిన్సిపాల్,సిబ్బందికి ఎమ్మెల్యే సూచనలు

**మదనపల్లె (ప్రజా సీమ)**

పట్టణంలోని చారిత్రాత్మక బీ.టీ.కళాశాలకు ఇటీవల బదిలీపై వచ్చి విధులలో చేరిన కళాశాల నూతన ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు తమ సిబ్బందితో కలిసి మంగళవారం స్థానిక ఎమ్మెల్యే ఎం.షాజహాన్ బాషాని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.ఈ సందర్భంగా చారిత్రాత్మకమైన బీ.టీ కళాశాల సరైన మార్గంలో నడిపించి దాని అభ్యున్నతికి కృతనిశ్చయంతో పనిచేయాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రిన్సిపల్,వారి సిబ్బందికి సూచించారు.అనంతరం ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తామంతా శక్తివంచన లేకుండా కృషి చేసి కళాశాల అభివృద్ధికి పాటుపడతామని స్పష్టం చేశారు.ప్రిన్సిపల్ తోపాటు ఎమ్మెల్యేని కలిసిన బృందంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,డాక్టర్ దేరంగుల శ్రీనివాసులు,డాక్టర్ జి.చిన్నారెడ్డి,ఎల్.బి ప్రదీప్,టి.బాలాజీ,డాక్టర్ ఎస్.గురుప్రసాద్,డాక్టర్ పి.రవీంద్రనాథ్ రెడ్డి,బోధనేతర సిబ్బంది ఉన్నారు.



## విద్యుత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాన్ని కోరుతూ పోరాటం

### విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలను దృష్టిలో పెట్టుకోండి

**చిట్వేల్,(ప్రజా సీమ)**

విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ ఉద్యోగుల సంఘాల పోరాట కమిటీ ఆందోళనను మరింత ఉధృతం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా పోరాట కమిటీ విడుదల చేసిన డిమాండ్లలో ప్రధానంగా విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయడం, 2022 పీఆర్సీని వెంటనే అమలు చేయడం, జేఎల్ఎం గ్రేడ్--2 ఉద్యోగులకు మోటారు సైకిల్ అలవెన్స్ కల్పించడం, విద్యుత్ ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయడం, ప్రమాద భత్యం పెంచడం, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేయరాదని హామీ ఇవ్వడం, ఉద్యోగులందరికీ ఈపీ ఎఫ్తో పాటు జిపిఎఫ్ సౌకర్యం కల్పించడం, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించడం, కాంట్రాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి.ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని పోరాట కమిటీ నాయకులు హెచ్చరించారు. విద్యుత్ రంగ అభివృద్ధితో పాటు ఉద్యోగుల సంక్షేమాన్ని ప్రభుత్వం ప్రాధాన్యంగా తీసుకోవాలని వారు కోరారు.




## భూ ఆక్రమణలపై బహుజన యువసేన సమరశంఖం

### - ప్రభుత్వ భూములలో ఆక్రమణలను అరికట్టాలి
### - ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లి పట్టణంలోని ప్రభుత్వ లేఅవుట్లలో ఉన్న కమ్యూనిటీ పర్పస్ (సీపి) స్థలాలను ఆక్రమణదారుల నుంచి కాపాడాలని బహుజన యువసేన (బీవైఎస్) రాష్ట్ర అధ్యక్షులు పునీత్ కుమార్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు మంగళవారం తహసిల్దార్ మాధవికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని 21 ప్రభుత్వ లేఅవుట్లలోని కమ్యూనిటీ పర్పస్ స్థలాలపై వెంటనే సర్వే నిర్వహించాలని,ప్రభుత్వ స్థలాల్లో చేపట్టిన అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించి,ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని,ఆక్రమణలకు పాల్పడిన వ్యక్తులపై మరియు ఈ విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సామాజిక అవసరాల కోసం ఉద్దేశించిన స్థలాలను కబ్జా చేయడం ప్రజా ద్రోహమని,అధికారులు నిద్రమత్తు వీడి,ప్రభుత్వ భూములను పరిరక్షించే బాధ్యతను సక్రమంగా నెరవేర్చాలని హితవు పలికారు.లేనిపక్షంలో బహుజన యువసేన ఆధ్వర్యంలో దశలవారీగా పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.





## యదార్థ సంఘటనలతో తెరకెక్కిన చంద్రప్పన్ చిత్రం






### - ఈనెల 24న ఏపీ,తెలంగాణలో సినిమా విడుదల
### - ప్రేక్షకులు సినిమాను ఆదరించాలి
### - చిత్ర దర్శకులు,నిర్మాత డాక్టర్ పి.యష్మాన్ పిలుపు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఎలిగెంట్ ఎంటర్టైన్మెంట్స్ ప్రొడక్షన్ ఆధ్వర్యంలో తెరకెక్కిన చంద్రప్పన్ (రామసముద్ర వాసి) చలనచిత్రం ఈ నెల 24వ తేది ఆంధ్రప్రదేశ్,తెలంగాణ వ్యాప్తంగా వంద థియేటర్లు లో విడుదల చేయడం జరుగుతోందని సినిమా కథ,స్క్రీన్ ప్లే,డైలాగ్స్,సాహిత్యం,దర్శకు లు డా.పి.యష్మాన్ (డాక్టర్ సులేమాన్) తెలిపారు.మంగళవారం స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాస్తవిక అంశాల ఆధారంగా ఈ సినిమా నడుస్తుందని, మదనపల్లెకు ఈ సినిమాకు చాలా అనుబంధం ఉందని,ఈ సినిమాను మదనపల్లె ప్రజలకు అంకితమిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఈ సినిమాకు సంగీతం మహావీర్,ఎడిటింగ్ ఒమస్తా స్టూడియోస్ అందించారని వివరించారు. ఈ సినిమాలో ఆరు పాటలు,రెండు ఫైట్లు ఉండడంతో పాటు,చిత్ర పరిశ్రమకు చెందిన సీనియర్ నటీనటులు చాలా మంది ఇందులో నటించారని వివరించారు.అంతేకాకుండా 320 మంది మదనపల్లెకి చెందిన స్థానిక నటీనటులకు చంద్రప్పన్ సినిమాలో అవకాశం ఇచ్చి వెండితెరకు పరిచయం చేస్తున్నామన్నారు .మదనపల్లె మరియు పరిసర ప్రాంతాల్లో సినిమా షూటింగ్ జరుపు కోవడం జరిగిందని,లోకల్ ఆర్టిస్టుల ప్రతిభకు ఈ సినిమా అద్దం పడుతుందన్నారు .ప్రజలు,సినిమా అభిమానులు,ప్రేక్షకులు థియేటర్లకు వచ్చి చంద్రప్పన్ సినిమాను వీక్షించి ఆదరించాలని కోరారు.సినిమా రంగంలో తొలిసారి తానే స్వీయ దర్శకత్వంలో తీసిన చంద్రప్పన్ సినిమాకు కథ,స్క్రీన్ ప్లే,డైలాగ్స్,సాహిత్యం తానే అందించానని చెప్పారు.ప్రముఖ గాయని,గాయకులచే సినిమాలో ఆరు పాటలు పాడించడం జరిగిందని,స్టంట్ మాస్టర్లు బాబు,విక్రంల ఆధ్వర్యంలో ఫైట్స్ చిత్రీకరించా మన్నారు .సినిమాలో కథనాయికిగా సోనాలి నటించారని ,చాలామంది సీనియర్ ఆర్టిస్టులు ఈ సినిమాలో కనిపిస్తారన్నారు.మదనపల్లె నుంచి పూర్తిస్థాయిలో ఒక మంచి సినిమాను వెండితెర మీద విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు.ఈ సినిమా తర్వాత కూడా మరిన్ని సినిమాలను తీయడానికి సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.భవిష్యత్తులో తీయబోవు చిత్రాలలో కూడా స్థానిక నటీనటులకు అవకాశం కల్పిస్తామన్నారు.చంద్రప్పన్ సినిమాకు సంబంధించి మధురలో ఆడియో,టీజర్లు విడుదలయ్యాయని,అమెజాన్ ప్రైమ్ ఓటిటిలోను ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుందన్నారు.కావున ప్రజలు ప్రేక్షకులు ఈ సినిమాను వెండి తెరపై థియేటర్లకు వచ్చి చూసి ఆదరించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా వైద్యుడిగా బాధ్యతలు నిర్వహిస్తూ మొదటి చిత్రం చంద్రప్పన్ స్వీయ దర్శకత్వం వహించడంతోపాటు తాను నటించిన సినిమాను ఆదరించి మరిన్ని చిత్రాలు తీయడానికి అండగా నిలవాలని కోరారు.ఈ సమావేశంలో నటులు దినకర్,పణికర్ రెడ్డి,రషీద్,నవీన్, శివ,సంతోష్ శెట్టితోపాటు పలువురు పాల్గొన్నారు.

## పీలేరులో విషాదం

### ఆర్టీసీ బస్సు కిందపడి 17 ఏళ్ల యువతి మృతి
### పాత బస్టాండ్ సమీపంలో ఘోర ప్రమాదం..
### ఎంసెట్ అర్హత సాధించిన విద్యార్థిని దుర్మరణం

**పీలేరు, ప్రజాసీమ :**



అన్నమయ్య జిల్లా పీలేరులో మంగళవారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. పీలేరు ప్రభుత్వ ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయురాలు రహీమున్నీసా కుమార్తె అసిన్ తాజ్ (17) ఆర్టీసీ బస్సు కిందపడి దుర్మరణం పాలైంది.సమాచారం ప్రకారం, పీలేరు--సదుం రహదారిలోని ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న తల్లి రహీమున్నీసాను ఇంటికి తీసుకువెళ్లేందుకు అసిన్ తాజ్ అయ్యప్పరెడ్డి కాలనీ నుంచి ద్విచక్రవాహనంపై పాఠశాల వైపు వెళ్తోంది. ఈ క్రమంలో పీలేరు పాత బస్టాండ్ సమీపానికి చేరుకోగానే ప్రమాదవశాత్తు ఆర్టీసీ బస్సు కిందపడింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.ఇటీవల నిర్వహించిన ఎంసెట్ పరీక్షలో అసిన్ తాజ్ అర్హత సాధించి, ఉన్నత విద్యలో ప్రవేశం కోసం సర్టిఫికెట్ల ధృవీకరణ (వెరిఫికేషన్) ప్రక్రియలో ఉండగా ఈ విషాదం చోటుచేసుకోవడం కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, స్థానికులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. చదువులో ప్రతిభ కనబరిచిన కుమార్తెను కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు. ఘటనా స్థలంలో విషాదఛాయలు అలుము కున్నాయి .సమాచారం అందుకున్న పీలేరు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ లోకేష్ సంఘటన స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలను పరిశీలించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై విచారణ కొనసాగుతోంది.

## సుదీర్ఘంగా పెండింగులో ఉన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి






### - ఫ్యాప్టో ఆధ్వర్యంలో మదనపల్లెలో ధర్నా,నిరసన

**మదనపల్లె (ప్రజా సీమ) :**

దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) పిలుపు మేరకు జిల్లా కేంద్రం మదనపల్లెలో మంగళవారం ఉపాధ్యాయులు భారీ ర్యాలీ,ధర్నా నిర్వహించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా చేపట్టి అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు హేమలత,పోకల మధుసూదన్,గఫూర్ ఖాన్ లు మాట్లాడుతూ ఇన్-సర్వీస్ ఉపాధ్యాయులకు విద్యాహక్కు చట్టాన్ని సవరించి టెట్ నిబంధన నుండి శాశ్వత మినహాయింపు ఇవ్వాలన్నారు.చట్ట సవరణ జరిగేలోపు ఇన్-సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించాలన్నారు.అలాగే తక్షణమే 12వ వేతన సవరణ సంఘాన్ని ఏర్పాటు చేసి వేతన సవరణను అమలు చేయడంతోపాటు,ఆలస్యమైనందుకుగాను 30 శాతం మధ్యంతర భృతిని (ఐఅర్) ప్రకటించాలన్నారు.పెండింగ్‌లో ఉన్న 4 డీఏలను వెంటనే ప్రకటించి,గత డీఏ బకాయిలు,పీఆర్సీ, సరెండర్ లీవ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు.సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు బోధన మినహా ఇతర నాన్-టీచింగ్ పనులను పూర్తిగా రద్దు చేసి,ప్రతి ఉన్నత పాఠశాలలో నాన్-టీచింగ్ స్టాఫ్,కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలన్నారు.పంచాయతీరాజ్,ఇత ర యాజమాన్యాల్లో కరోనా సమయం నుండి పెండింగ్‌లో ఉన్న వెయ్యికి పైగా కారుణ్య నియామకాలను కలెక్టర్ పూల్ ద్వారా తక్షణమే పూర్తి చేయాలన్నారు. ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించి,అందరినీ లోకల్ కేడర్‌గా పరిగణిస్తూ అన్ని గెజిటెడ్ పోస్టులకు పదోన్నతులు కల్పించాలని,బాలికల విద్య కోసం ఏర్పాటు చేసిన హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో తక్షణమే ఉపాధ్యాయులను నియమించి, వాటిని ఇంటర్ బోర్డుకు అప్పగించే ప్రయత్నాన్ని విరమించుకుని యధాతథంగా కొనసాగిం చాలన్నారు ఈహెచ్ఎస్,మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలన్నారు.ఎంటిఎస్ పార్ట్ టైమ్ టీచర్ల రిటైర్మెంట్ వయస్సు 62 ఏళ్లకు పెంచి వారి సర్వీసులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి,ఫ్యాప్టో నాయకత్వంతో చర్చలు జరిపి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ,లేనిపక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో శివారెడ్డి,జగన్మోహన్ రెడ్డి,వేణుగోపాల్ రెడ్డి,కడియాల మురళి ,రాజారెడ్డి ,జనార్దన్ రెడ్డి,మోహన్ కుమార్ రెడ్డి,అమరనాథ్ రెడ్డి,సోమశేఖర్ రెడ్డి,కిషోర్ కుమార్ రెడ్డి,జాబీర్ మోహన్ యాదవ్,సుధాకర్ నాయుడు,రవి ప్రకాష్,రమేష్,బాలాజీ,శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,విజయ్,సుధాకర్ నాయుడు,హరిబాబు,నరసింహులు,సుబ్బారెడ్డి,ఫ్యాక్టో నాయకులు పాల్గొన్నారు.

# చట్టం ఎవరికీ చుట్టం కాదు నేరాలపై పూర్తి అవగాహన ప్రజలకు అవసరం

## ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాలే మేరకు సమావేశాలు

## రైల్వే కోడూరు రూరల్ సీఐ శ్రీనివాసులు

**చిట్వేలి (ప్రజా సీమ)**

చట్టం ఎవరికి చుట్టము కాదని ప్రజలకు చట్టాలపై అవగాహన అవసరమని చట్ట వ్యతిరేక పనుల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన చెంది ఉండాలని ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవడం భారతీయులుగా మనకు బాధ్యతను రైల్వే కోడూర్ రూరల్ సీఐ శ్రీనివాసులు, చిట్వేలి ఎస్సై వినోద్ కుమార్, వెల్లడించారు. తిరుపతి జిల్లా చిట్వేలి మండల పరిధిలోని నాగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు యువరాదన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేస్తామని తెలియజేశారు. చట్ట పరిధిలో ఉన్న వాటిపై పూర్తి అవగాహన అవసరమన్నారు. బాల్య వివాహాలు వంటి వాటిపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో జూదం, పేకాట, కోడిపందాలు, గుండాట, చట్ట వ్యతిరేక పనులు చేసిన వారి పట్ల చర్యలు తప్పవని తెలియజేశారు. పల్లె వాతావరణం లో ప్రశాంతత నెలకొల్పే విధంగా ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గ్రామాలలో ఎవరైనా చేసిన అటువంటి వారి వివరాలు పోలీసులకు తెలియచేయాలని అటువంటి వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. టూ వీలర్ నడిపే వాహనదారుడు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కు పాదం మోపుతామన్నారు. ఎర్రచందనాన్ని అక్రమంగా రవాణా చేసిన వారి వివరాలను తెలియజేయాలని పోలీసులకు సహకరించాలని వారు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోమండల విద్యాశాఖ అధికారి కాజా మొహద్దీన్, వెలుగు ఏపిఎం చంద్రకళ, ధనలక్ష్మి, అంగన్వాడి సూపర్వైజర్ సురేఖ రాణి, పాఠశాలల ఉపాధ్యాయులు ఆ గ్రామపంచాయతీ మహిళలు గ్రామ పెద్దలు చిట్వేలి పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాధవరంలో హిందూ స్మశాన వాటిక లో అపరిశుభ్రతపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు





**సిద్ధవటం ప్రజా సీమ**

హిందు స్మశాన వాటికలో అపరిశుభ్రతపై జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు సిద్ధవటం మండలం మాధవరం ,1 ఎస్ కే ఆర్ నగర్ గ్రామంలోని సర్వే నెంబర్ 902 నందు హిందూ స్మశాన వాటికకు హిందువులు వాడుకుంటున్నామని ఆ ప్రాంతంలో గ్రామ పంచాయతీకి సంబంధించిన చెత్తను డంపింగ్ చేయడం వల్ల స్మశాన వాటిక ఇబ్బందికరంగా ఉందని స్మశాన వాటిక హద్దులు మరియు చెరువు విస్తీర్ణం సర్వే నిర్వహించి చెత్త డంపింగ్ వేయకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ కు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు ఈ సందర్భంగా మంగళవారం మాధవరం గ్రామంలోని తన నివాసంలో నరసింహ మాట్లాడుతూ రాజ్యాంగం లోని అదీకరణం 21 ప్రకారం గౌరవప్రదమైన జీవన హక్కులో భాగంగా అంత్యక్రియలు నిర్వహించేందుకు తగిన ప్రజా సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యతని స్మశానానికి సంబంధించి వాడుకుంటున్న స్థలాన్ని సర్వే నిర్వహించి హద్దులు ధ్రువీకరించి స్మశాన వాటికలో చెత్తాచెదారం వేయకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కడపలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశామన్నారు

# నమస్తే దినోత్సవాన్ని విజయవంతం చేయాలి:

## ఎంపీడీవో జయశ్రీ

## పారిశుద్ధ్య కార్మికుల కోసం ఆరోగ్య శిబిరం.. నమస్తే పథకంపై అవగాహన కార్యక్రమం

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్:**

జూలై 14న నిర్వహిస్తున్న "నమస్తే దినోత్సవం" సందర్భంగా తిరుపతి జిల్లా పుల్లంపేట మండలంలోని పుల్లంపేట గ్రామ సచివాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జయశ్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం, ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామపంచాయతీల్లో నమస్తే పథకంపై ప్రజలు, లక్షిత వర్గాలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం, ఆరోగ్య భద్రత, సామాజిక గౌరవాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఆరోగ్య శిబిరంలో పారిశుద్ధ్య కార్మికులు, సంబంధిత సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య వివరాలను నమోదు చేశారు. అలాగే అర్హులైన పారిశుద్ధ్య కార్మికులకు పీపీఈ కిట్లు, బీమా పథకాలు, హెల్త్ కార్డులు తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామపంచాయతీల్లో నిర్వహించిన కార్యక్రమాల ఫొటోలను సేకరించి, ప్రతి మండలానికి ఒకే పీడీఎఫ్ రూపంలో సిద్ధం చేసి సంబంధిత నమస్తే మాస్టర్ ట్రైనర్ల ద్వారా జిల్లా పంచాయతీ అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్, ఏఎన్ఎం లక్ష్మీదేవి, ఆశా వర్కర్ లక్ష్మి, గ్రామ సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యం పొందాలి

## - ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

నిరంతరం ప్రజాసంక్షేమాన్ని ఆకాంక్షించే ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని మదనపల్లె ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ ఆకాంక్షించారు. మంగళవారం మదనపల్లె టౌన్ నీరుగట్టువారిపల్లి చౌడేశ్వరి గుడి సమీపంలోని ఆంజనేయస్వామి ఆలయంలో మదనపల్లె ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ ఆద్వర్యంలో పవన్ కళ్యాణ్ గోత్రనామాల పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ కు ఆంజనేయ స్వామి దీవెనలు,ఆశీస్సులు నిరంతరం వుండాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ జంగాల శివరామ్ మాట్లాడుతూ కుడి భుజానికి తీవ్రమైన శస్త్రచికిత్స చేయించుకుని ముంబయిలోని ప్రముఖ కోకిలాబెన్ ఆసుపత్రిలో ఉన్న పవన్ కళ్యాణ్ ఆంజనేయస్వామి ఆశీస్సులతో త్వరలోనే ప్రజాక్షేత్రంలోకి వస్తారని అన్నారు. గతంలో సినిమా షూటింగుల సమయంలో పవన్ కళ్యాణ్ భుజానికి తీవ్రమైన గాయాలయ్యాయని, 2019 ఎన్నికల తరువాత మదనపల్లెకు వచ్చిన సందర్భంగా ప్రజల తాకిడి ఎక్కువై భుజాల గాయం మరింత తీవ్రమైందని పలు సందర్భాల్లో పవన్ కళ్యాణ్ చెప్పడం జరిగిందన్నారు. చాలా కాలంగా ఈ పాత గాయాల నొప్పితో ఆయన బాధపడుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో సైతం కూటమి విజయం కోసం ఈ తీవ్రమైన భుజం నొప్పిని భరిస్తూనే ఆయన విరామం లేకుండా పర్యటనలు చేశారు. అనంతరం గత ప్రభుత్వ తప్పిదాలు సరి చేస్తూ ప్రజాపాలన సాగిస్తున్నారు. హడావుడి ముగియడంతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం శస్త్రచికిత్స చేయించుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించుకున్నారు .ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్యుల బృందం పవన్ కళ్యాణ్ కు దాదాపు మూడున్నర గంటలపాటు శ్రమించి ఈ భుజం ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేసిందన్నారు. ఇటీవలే ఆయన సైనస్ సమస్యకు కూడా ఒక సర్జరీ చేయించుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం భుజం శస్త్రచికిత్స పూర్తి కావడంతో వైద్యుల నిరంతర పర్యవేక్షణలో పవన్ కళ్యాణ్ వేగంగా కోలుకుంటున్నారన్నారు .ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు గ్రానైట్ బాబు,గడ్డం లక్ష్మీపతి,ఉమ్మడి చిత్తూరు జిల్లా జాయింట్ సెక్రటరీ సనావుల్లా,టౌన్ సెక్రటరీ జనార్ధన్,టౌన్ ఉపాధ్యక్షులు పురం నగేష్,టౌన్ ప్రధాన కార్యదర్శి వరికోళ్ల నాగరాజు,గుమ్మిశెట్టి గోపాల కృష్ణ,రూరల్ ఉపాధ్యక్షులు సువారపు చంద్రశేఖర్ ,లక్కసముద్రం కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

## - రూ.14 లక్షలతో తాగునీటి బోరు,పైపులైన్లు ఏర్పాటు

## - దుబ్బిగానిపల్లిలో బోరును ప్రారంభించిన ఎమ్మెల్యే జహా

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రాయలసీమలో వర్షాభావ పరిస్థితులతో తీవ్ర నీటి కొరత ఏర్పడడం అందరికీ తెలిసిందే. అయితే మదనపల్లి నియోజకవర్గంలో తాగునీటికి కొరత ఏర్పడకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజలకు తాగునీరు అందిస్తున్నామని ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు. మంగళవారం మదనపల్లి గ్రామీణ మండలం,దుబ్బిగానిపల్లి పంచాయతీ,రెడ్డివారి పల్లి గ్రామంలో 14 లక్షల రూపాయలతో బోర్ డ్రిల్లింగ్,మోటారు,పైపులైను ఏర్పాటు చేసి నేడు ప్రజలకు మంచినీరు అందించే కార్యక్రమానికి పూజలు నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత నిస్తున్నామని,ముఖ్యంగా తాగునీటి సమస్యను తీర్చుడానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు చల్లా నరసింహులు,మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,ఎస్.ఆర్ షంషీర్,రెడ్డి రామ్ ప్రసాద్,రాజగోపాల్,కృష్ణమూర్తి,శ్రీనివాసులు ఒంటిమిట్ట,ప్రసాద్ నాయుడు,నవీన్ చౌదరి,జెసిబి వేణు,జయచంద్ర,ఎంపీడీవో తాజ్ మస్రూర్,సచివాలయ సిబ్బంది,స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# బయ్యారం అడవిలో బరితెగించిన అవినీతి...?

పోడు రైతులపై అటవీశాఖ దౌర్జన్యాలు ఆపాలి...!

అడవిని దోచుకుంటూ రైతులను వేధిస్తున్నది ఎవరు...?

కోళ్లు.. మేకలు.. నగదు వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు...!

ఏజెన్సీలో ఉండకుండానే అలవెన్స్‌లు దండుకుంటున్న అధికారులపై విచారణ జరపాలి...!

వాచర్ల అక్రమ వసూళ్లపై రేంజ్ ఆఫీసర్ స్నేహలతను సస్పెండ్ చేయాలి...!

విలేకరులను బెదిరించే అధికారం ఎవరిచ్చారు...?

మాజీ జెడ్పీటీసీ పాల్వంచ దుర్గ ఫైర్

**(ప్రజా సీమ)**

బయ్యారం రేంజ్ పరిధిలో అటవీశాఖలో జరుగుతున్నాయని తాను ఆరోపిస్తున్న అవినీతి, అక్రమాలపై మాజీ జెడ్పీటీసి పాల్వంచ దుర్గ తీవ్రస్థాయిలో మండి పడ్డారు. అడవిని కాపాడాల్సిన అధికారులే అక్రమాలకు అండగా నిలుస్తూ, పోడు రైతులపై వేధింపులకు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. స్థానికంగా నివసించకుండానే ఏజెన్సీ అలవెన్స్‌లు పొందుతున్న అటవీ శాఖ అధికారులు, ఉద్యోగులపై ప్రభుత్వం, విజిలెన్స్ శాఖలు వెంటనే సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఆర్టీఐ ద్వారా సమాచారం కోరగా, తప్పుడు వివరాలు ఇచ్చారని ఆరోపించారు. పోడు రైతుల నుంచి కోళ్లు, మేకలు, నగదు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు చాలా కాలంగా వినిపిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. వాచర్ల ద్వారా అక్రమ వసూళ్లు జరుగుతున్న విషయాన్ని రేంజ్ ఆఫీసర్ స్నేహలత దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పైగా ప్రజలతో అసభ్యంగా ప్రవర్తించే వాచర్లను నియంత్రించకుండా ప్రోత్సహిస్తున్నారనే అనుమానాలు ఉన్నాయని అన్నారు. అడవిలో జరుగుతున్నట్లు తాను ఆరోపిస్తున్న అక్రమాలను వెలుగులోకి తీసుకురావడానికి వెళ్లిన విలేకరులను "అడవిలోకి వస్తే కేసులు పెడతాం" అంటూ బెదిరించడం ప్రజాస్వామ్యంపై దాడేనని పాల్వంచ దుర్గ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాలను వెలికితీసే మీడియాను అడ్డుకోవడం వెనుక ఉన్న ఉద్దేశ్యమేంటో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బయ్యారం రేంజ్‌లో జరుగుతున్నట్లు తాను ఆరోపిస్తున్న అక్రమాలపై ఇప్పటికే ఎఫ్‌డీఓ, డీఎఫ్ఓలకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వాచర్ల ద్వారా అక్రమ వసూళ్లు జరిగాయనే ఆరోపణలపై రేంజ్ ఆఫీసర్ స్నేహలతపై స్వతంత్ర విచారణ జరిపి, విచారణ పూర్తయ్యే వరకు ఆమెను విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. "అడవిని కాపాడాల్సిన చేతులే అవినీతికి పాల్పడితే ప్రజలు ఎవరిని నమ్మాలి..? పోడు రైతుల కన్నీళ్లకు, విలేకరులపై బెదిరింపులకు ప్రభుత్వం వెంటనే స్పందించాలి. బాధ్యులపై చర్యలు తీసుకునే వరకు మా పోరాటం ఆగదు" అని పాల్వంచ దుర్గ హెచ్చరించారు.



ప్రజా సీమ

# తాగునీటిని వృధా చేస్తే జరిమానా విధింపు

## కలెక్టర్ ఇలా త్రిపాఠి వెల్లడి

పజా సీమ

ఎక్కడ కూడా తాగునీరు వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా తాగునీటిని వృధా చేస్తే జరిమానాలు విధించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో రూ. 10 వేలు, గ్రామ పంచాయతీల పరిధిలో రూ. 5వేల జరిమానా విధించాలని సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తాగునీటి సరఫరా, సాగునీటి లభ్యత, భూగర్భ జలాల పెంపుదల తదితర అంశాలపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రధాన జలాశయాలైన నిజాంసాగర్, శ్రీరాంసాగర్ రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, తాగు, సాగునీటి అవసరాలకు అవి ఏమేరకు సరిపోతాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం వల్ల ఈసారి వర్షాభావ పరిస్థితులు నెలకొనే అవకాశాలు ఉన్నందున, అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎంతో జాగ్రత్తగా వినియోగించుకోవాల్సిన అవరసం ఉందన్నారు. ప్రత్యేకించి తాగునీటిని ఏమాత్రం వృధా చేయకుండా, భవన నిర్మాణాలు వంటి ఇతర అవసరాలకు మళ్లించకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీ పర్యవేక్షణ చేయాలన్నారు. ఎక్కడైనా తాగునీటిని వృధా చేస్తే, బాధ్యులకు జరిమానాలు విధించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అన్ని నివాస ప్రాంతాలకు, ప్రజల అవసరాలకు సరిపడా రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ఇరిగేషన్, ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులు అన్ని నివాస ప్రాంతాలలో తాగునీటి సరఫరా స్థితిగతులను పరిశీలించి సంయుక్తంగా సమగ్ర నివేదికను సమర్పించాలని ఆదేశించారు. వర్షపు నీటిని ఒడిసిపడుతూ, భూగర్భ జలాలు వృద్ధి చెందేలా అవకాశం ఉన్న చోట ఫాంపాండ్స్, ఇతర వాటర్ షెడ్ నిర్మాణాలు జరిపించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ముఖ్యంగా గ్రౌండ్ వాటర్ లెవెల్స్ పడిపోయిన చోట, నీటి వనరుల లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రాధాన్యత క్రమంలో వీటి నిర్మాణాలు చేపట్టాలని అన్నారు. ఎక్కడ కూడా తాగునీటి విషయమై ప్రజలు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అదేవిధంగా ఖరీఫ్ పంటల సాగుకు ఆయా ప్రాజెక్టుల కింద ఆయకట్టుకు అవసరమైన మొదటి, రెండు తడులు నీటిని అందించేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అంకిత భావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వి.భుజంగరావు, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీ.ఆర్.డీ.ఓ సాయన్న, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి ప్రకాశ్, ఆర్.డబ్ల్యూ.ఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కూరగాయలు తినండి .

## షుగర్ అదుపులో పెట్టుకోండి. డాక్టర్ మోయిన్ పాషా.

పజా సీమ



ప్రతి షుగర్ వ్యాధిగ్రస్తులు కూర కాయలు తిని షుగర్ వ్యాధిని అదుపులో పెట్టుకో వాలని ఎం ఎం ఎస్ ఆసుపత్రి ప్రముఖ వైద్యులు డాక్టర్ మోయిన్ పాషా కోరారు. వివిధ కాయగూరల వివరాలు ఆయన వివరించారు. కాకరకాయ: ఇన్సులిన్ నిరోధకతను తగ్గించి షుగర్ లివెల్స్ను పెరగ కుండా చేస్తుంది. బీరకాయ: అధిక ఫైబర్ వల్ల ఇన్సులిన్ నిరోధకతను నియం త్రిస్తుంది. సొరకాయ: తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ ఉండటం వల్ల బ్లడ్ షుగర్ను నియరత్రస్తుంది తెలిపారు. బెండకాయ: కార్బోహైడ్రేట్లు షుగర్గా మారడాన్ని నెమ్మదింపజేస్తుంది అన్నారు . గోరుచిక్కుడు: దీనిలోని ఫైబర్ రక్తంలో గ్లూకోజ్ పెరగకుండా అడ్డుకుంటుంది తెలిపారు . మునగకాయ: ఇందులోని అధిక ఫైబర్ ఉంటుందని జీర్ణక్రియను నియంత్రణలో సహాయపడుతుంది అని వివరించారు. మెంతికూర: పోషకాలు పుష్కలంగా ఉండి చెక్కర స్థాయిలను అదుపులో ఉంచుతుంది అని తెలిపారు. పచ్చి బొప్పాయి: ఫైబర్ కంటెంట్ వల్ల చెక్కర స్థాయులు పెరగకుండా కాపాడుతుంది అని పేర్కొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం జూలై 15న మహా ధర్నా జయప్రదం చేయండి

## సీపీఎం కరపత్రాలు విడుదల

(ప్రజా సీమ)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 15న ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద జరిగే "మహా ధర్నా" ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు.సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట శ్రీనివాస్, దుర్గం దినకర్ మాట్లాడుతూ మన దేశంలో యువశక్తి ఎక్కువగా ఉన్నా నిరుద్యోగం కూడా ఎక్కువగా ఉందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యమే దీనికి కారణమని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు అన్న హామీని నెరవేర్చలేదని, రాష్ట్రంలోనూ గత, ప్రస్తుత ప్రభుత్వాలు ఉద్యోగాల భర్తీలో ఒకే విధంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఖాళీగా ఉన్న ఉద్యోగాలను వెంటనే భర్తీ చేయాలని, అప్పటివరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ముంజం ఆనంద్ కుమార్, జె. రాజేందర్, గోడిసెల కార్తీక్, యువజన నాయకులు పాల్గొన్నారు.



# మంత్రి నారా లోకేష్ ప్రొద్దుటూరు పర్యటన సమావేశ స్థలాన్ని పరిశీలిస్తున్న వక్ఫ్ బోర్డు స్టేట్ డైరెక్టర్ జాకీర్ అహ్మద్

ప్రొద్దుటూరు జూలై 14 ప్రజా సీమ :

రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రొద్దుటూరు పర్యటిస్తున్న సందర్భంగా స్థానిక జమ్మలమడుగు బైపాస్ రోడ్డులోని తిమ్మయ్య కళ్యాణ మండపం సమీపాన ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని మంగళవారం వక్ఫ్ బోర్డు డైరెక్టర్ బేపారి జాకీర్ అహ్మద్, ఆయన సోదరుడు టిడిపి నాయకుడు ఆరిఫ్ వారి అనుచరులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంత్రిగా ప్రొద్దుటూరు నియోజకవర్గనికి మొదటిసారి ప్రొద్దుటూరులో కార్యకర్తల సమావేశానికి వస్తున్న సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలు విరివిరిగా భారీ సంఖ్యలో హాజరుకావాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు



# కరీంనగర్‌లో యశోదా ఆసుపత్రుల అత్యాధునిక రోబోటిక్ యూరాలజీ సేవలు

## ప్రత్యేక సంప్రదింపుల ద్వారా కిడ్నీ, ప్రోస్టేట్ తదితర వ్యాధులకు నిపుణుల వైద్య సేవలు అందుబాటులోకి

## ప్రారంభించాయి.యశోదా ఆసుపత్రుల యూరాలజీ నిపుణుడు, రోబోటిక్ యూరో-క్యాన్సర్ శస్త్ర-చికిత్స నిపుణుడు, డా. కౌశిక్ అమన్చర్ల

పజా సీమ

కరీంనగర్ ప్రజలకు అత్యాధునిక యూరాలజీ, రోబోటిక్ శస్త్రచికిత్సలు, కిడ్నీ మార్పిడి నిపుణుల సేవలను అందుబాటులోకి తీసుకొస్తూన్నట్లు కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స నిపుణుడు డా. కౌశిక్ అమన్చర్ల అన్నారు. మంగళవారం రోజున కరీంనగర్ యశోద బ్రాంచ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో డా. కౌశిక్ అమన్చర్ల మాట్లాడుతూ, హైదరాబాద్‌కు చెందిన యశోదా ఆసుపత్రులు ప్రత్యేక సంప్రదింపుల కార్యక్రమాన్ని ప్రారంభించాయి.యశోదా ఆసుపత్రుల యూరాలజీ నిపుణుడు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,కిడ్నీ, ప్రోస్టేట్, మూత్రాశయం, మూత్రనాళాల వ్యాధులు, కిడ్నీ రాళ్లు, పురుషుల సంతానలేమి, కిడ్నీ మార్పిడి వంటి సమస్యలకు సమగ్ర వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.రోబోటిక్ శస్త్రచికిత్సల ద్వారా తక్కువ రక్తస్రావం, తక్కువ నొప్పి, త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే యూరాలజీ సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా మెరుగైన చికిత్స అందించవచ్చనే అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని చెప్పారు.ఈ సమావేశంలో యశోదా ఆసుపత్రుల కార్పొరేట్ సంబంధాల సీనియర్ మేనేజర్ జి. సుధీర్ రెడ్డి, కరీంనగర్ ప్రతినిధి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రామగుండం పోలీస్ కమిషనర్

(ప్రజా సీమ)

సింగరేణి భరోసా యాత్రలో పాల్గొనేందుకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లాకు విచ్చేసిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని మంగళవారం ఆర్జీ-01 పరిధిలోని ఓసీపీ-05 వద్ద రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.



# నేకానాపురంలో "సర్" కార్యక్రమంలో వీరనాల రామచంద్ర

సిద్ధవటం ప్రజా సీమ

రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆదేశాల మేరకు సిద్ధవటం మండలం నేకానాపురం గ్రామపంచాయతీలో నిర్వహించిన సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ ) కార్యక్రమంలో సిద్ధవటం మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వీరనాల రామచంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా వీరనాల రామచంద్ర మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా అవసరమైన సవరణలు చేసుకోవాలని కోరారు.అలాగే ఎన్నికల కమిషన్ "సర్" కార్యక్రమాన్ని ఈ నెల 24వ తేదీ వరకు పొడిగించినందున, ఈ అవకాశాన్ని ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటరు వివరాల్లో ఏవైనా మార్పులు, చేర్పులు లేదా సవరణలు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించి గడువు ముగిసేలోపు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. స్థానిక నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు బి ఎల్ వో లు , పార్టీ కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మూడు నెలలుగా వెలగని వీధి దీపాలు

## అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆవేదన

పుల్లంపేట, (ప్రజా సీమ)

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం అనంతంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జానకిపురం కాలనీలో గత మూడు నెలలుగా పలు వీధి దీపాలు వెలగకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడంపై గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి వేళల్లో వీధులు పూర్తిగా చీకటిమయం కావడంతో చిన్నారులు, మహిళలు, వృద్ధులు బయటకు రావడానికి భయపడుతున్నారని స్థానికులు తెలిపారు. విషసర్పాలు, వీధి కుక్కల సంచారం పెరిగే అవకాశం ఉండటంతో ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంటోందని పేర్కొన్నారు.ఈ సమస్యను గ్రామపంచాయతీ అధికారులతో పాటు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) దృష్టికి కూడా తీసుకెళ్లినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపించారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే పాడైన వీధి దీపాలను మరమ్మతు చేసి వెలిగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



# కాపునేత ముద్రగడ పద్మనాభం అకాల మరణం కలచివేసింది

## - వైకాపా యువనేత హర్షవర్ధన్ రెడ్డి దిగ్భ్రాంతి

మదనపల్లె (ప్రజా సీమ) :

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సీనియర్ నాయకుడు,మాజీ మంత్రి,కాపు ఉద్యమానికి చిరునామాగా నిలిచిన ముద్రగడ పద్మనాభం మరణం అత్యంత బాధాకరమని వైఎస్సార్‌సీపీ మదనపల్లె నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.కాపు సామాజికవర్గ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన ఉద్యమ నాయకుడిగా ముద్రగడ పద్మనాభం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.ఆయన చేపట్టిన ఉద్యమాలు,ప్రజా సమస్యలపై చూపిన నిబద్ధత,ధైర్యసాహసాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.ముద్రగడ పద్మనాభం మరణంతో రాష్ట్ర రాజకీయాలు ఒక ప్రజా నాయకుడిని కోల్పోయాయని,ఆయన సేవలు ఎప్పటికీ మరువలేనివని హర్షవర్ధన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు వెల్లడించారు.



# గ్రామ పంచాయతీ ల విద్యుత్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వంమే భరించాలి:

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్:

(ప్రజా సీమ)

భారతీయ జనతా పార్టీ రామడుగు మండల శాఖ అధ్యక్షులు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయితీ లకు నిధులు మేమే ఇస్తున్నాం అని గొప్పలు చెప్పుకుంటు గ్రామ పంచాయితీ లను రాష్ట్ర ప్రభుత్వాలే నడిపిస్తున్నాయని గత ప్రభుత్వం ఇప్పడి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగల్భాలు పలుకుతూ గ్రామాలలో ఉన్నటువంటి వీధి దీపాల మరియు నల్ల విద్యుత్ బిల్లులను గ్రామ పంచాయితీ లనే కట్టమనడం విడ్డురంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు.గ్రామ పంచాయితీ లో పెండింగ్ ఉన్నటువంటి కరెంట్ బిల్లులను గ్రామ పంచాయితీ నుండే కట్టాలి అని అధికారులు దౌర్జన్యం గా వ్యవహరించడం పట్ల మేకల ప్రభాకర్ యాదవ్ మండిపడ్డారు.మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ లలో ఉన్నటువంటి పెండింగ్ విద్యుత్ బిల్లులు సుమారు 6 కోట్ల రూపాయలను ప్రభుత్వం మే చెల్లించాలని వారు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టినటువంటి ప్రజా పాలన కి కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోవడం పట్ల ఆవేదన వ్యక్తంచేశారు.నియోజకవర్గం లో ండల అధ్యక్షులు సంటి జితేందర్ యువ మోర్చా మండల అధ్యక్షులు దయ్యాల రాజు నాయకులు పురేళ్ల రాజశేఖర్ వేముల రమేష్ లంక నర్సింగమ్ తదితరులు పాల్గొన్నారు.

# స్కాలర్ షిప్ ను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలీ.

(ప్రజా సీమ)

పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల, జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల రమాదేవి లా డిమాండ్ డిమాండ్ చేశారు.చలో సెక్రటేరియట్ కు వెళ్ళే ఏఐఎస్ఎఫ్ నాయకుల అక్రమ అరెస్టుల కు ఖండన వెంటనే విడుదల చేయాలి.రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని, పెండింగ్లో ఉన్న ఫీజు రీయాంబర్స్ మెంట్ మరియు స్కాలర్ షిప్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని (నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఉమెన్) ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు యు జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల, జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల రమాదేవి లు డిమాండ్ చేశారు. "విద్యా హక్కు వ్యాపారం కాదు" అని మేము ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూగా స్పష్టం చేస్తున్నాం.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం, రాష్ట్ర ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు, ఏఐఎస్ఎఫ్ (ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్) జూలై 14న "చలో సెక్రటేరియట్" కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుతంగా జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి, పోలీసులు అక్రమంగా మరియు ముందస్తుగా ఏఐఎస్ఎఫ్ నాయకులు కామ్రేడ్ రేణికుంట్ల ప్రీతం, సాగర్ మరియు సురేష్ లను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించ డాన్ని ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ తీవ్రంగా ఖండి స్తోంది.ఇది విద్యార్థుల గొంతు నొక్కే ప్రయత్నం మరియు ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన. అరెస్టు చేసిన నాయకులను వెంటనే మరియు బేషరతుగా విడుదల చేయాలని శనిగరపు తిరుమల, రేణికుంట్ల రమాదేవి లు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చ రిస్తున్నాం. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సమస్యలపై స్పందించి, స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయకపోతే, రాబోయే రోజుల్లో విద్యార్థి, మహిళా సంఘాలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వ కార్యకలాపాలను స్తంభింప చేస్తామని ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షురాలు శనిగరపు తిరుమల, జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల రమాదేవి లు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించిన రూ.12 లక్షల విలువైన 31 మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగింత

(ప్రజా సీమ)

కరీంనగర్ వన్టౌన్ పోలీసులు సీఈఐఆర్ (సిఈఐఆర్) పోర్టల్ ద్వారా ట్రేస్ చేసిన సుమారు రూ.12 లక్షల విలువైన 31 మొబైల్ ఫోన్లను ఆయా యజమానులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి పాల్గొని బాధితులకు ఫోన్లను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి, సిఈఐఆర్ పోర్టల్లో నమోదు చేసుకుంటే ఫోన్ను గుర్తించి తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించడంలో కృషి చేసిన వన్టౌన్ ఇన్స్పెక్టర్ రాంచందర్ రావు, పోలీసు సిబ్బందిని ఏసీపీ అభినందించారు.



# ఏబీవీపీ బంద్ విజయవంతం

(ప్రజా సీమ) .

ఏబీవీపీ రాష్ట్ర పిలుపు మేరకు కమాన్ పూర్ లోని కళాశాలల మంగళవారం బంద్ నిర్వహించారు.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ఏబీవీపీ రాష్ట్ర పిలుపు మేరకు కమాన్ పూర్ లోని కళాశాలల బంద్అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర పిలుపు మేరకు కమాన్ పూర్ మండలం ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ జూనియర్, డిగ్రీ, కళాశాలలను బంద్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగపల్లి అభి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు చెల్లించాల్సిన సుమారు రూ.11,000 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు, బుర్ర యశ్వంత్ఇ మల్యాల వర్షిత్ ఇ జంగాపల్లి శివాజీఇ మడిశెట్టి అనిష్ ఇంకా కార్యకర్తలు ఈ బందుకు సహకరించి విజయవంతశీ చేసారు .



# ఇసుకను అక్రమంగా దారి మళ్లించిన మెండోరా ఆర్.ఐను సస్పెండ్ చేసిన కలెక్టర్

(ప్రజా సీమ)

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేరిట ఇసుకను అక్రమంగా దారి మళ్లించాడనే ఫిర్యాదు మేరకు, మెండోరా రెవెన్యూ ఇన్స్ పెక్టర్ (ఆర్ఐ) సదానంద్ ను సస్పెండ్ చేస్తూ కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇసుక అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు క్షేత్రస్థాయిలో అధికారులు గట్టి నిఘా కొనసాగిస్తున్న విషయం విదితమే. మన ఇసుక వాహనం బుకింగ్ యాప్ ద్వారా మాత్రమే ఇసుక తరలింపునకు అనుమతులు జారీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మెండోరా మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ సదానంద్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పేరిట ఇసుక తరలింపునకు అనుమతులు పొంది, ఇసుక నిల్వలను దారి మళ్లిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది. ఈ విషయమై ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను సైతం అధికారులతో వాకబు చేయించగా, తమకు ఇసుక అందలేదని వెల్లడించారు. దీనిని తీవ్రంగా పరిగణించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి, మెండోరా రెవెన్యూ ఇన్స్ పెక్టర్ సదానంద్ ను సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇసుక అక్రమ దారి మళ్లింపు విషయమై పూర్తి స్థాయిలో విచారణ జరిపి సమగ్ర నివేదిక సమర్పించాలని మైనింగ్ ఏ.డీని ఆదేశించారు. ఇసుక రవాణాలో అక్రమాలను ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అక్రమాలకు పాల్పడితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.



# పేదల అన్నంపై దందా.. 30 క్వింటాళ్ల అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం

## కిష్టంపేటలో పోలీసుల మెరుపు దాడి..వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు

(ప్రజా సీమ)



పేదల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా సేకరించి నిల్వ ఉంచిన వ్యవహారం తాండూర్ మండలంలో వెలుగుచూసింది. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టంపేట గ్రామ శివారులో నిర్వహించిన దాడిలో 30 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో శ్రీనివాస్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు తాండూర్ ఎస్సై ప్రసాద్‌రావు తెలిపారు.పోలీసుల వివరాల ప్రకారం, ప్రభుత్వం సరఫరా చేసే రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసి ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచినట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో తాండూర్ పోలీసులు వెంటనే దాడి నిర్వహించారు. తనిఖీల్లో భారీ మొత్తంలో రేషన్ బియ్యం బయటపడటంతో 30 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సంబంధిత వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా తాండూర్ ఎస్సై ప్రసాద్‌రావు మాట్లాడుతూ, ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేయడం, విక్రయించడం లేదా అక్రమంగా నిల్వ ఉంచడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇటువంటి కార్యకలాపాలపై పోలీసుల నిఘా కొనసాగుతుందని తెలిపారు.అలాగే, ఎక్కడైనా రేషన్ బియ్యం అక్రమ కొనుగోలు, విక్రయాలు లేదా నిల్వ జరుగుతున్నట్లు సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్సై ప్రసాద్‌రావు పేర్కొన్నారు.

# మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

(ప్రజా సీమ)

. మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని ఇన్చార్జి స్నేహలత అన్నారు.రామగుండం సి. పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి షీ టీమ్ వారు, ధర్మారం మండలం జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో ఉపాధ్యాయుల ట్రైనింగ్ లో షీ టీమ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది అందులో భాగంగా షీ టీమ్ మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు చైల్డ్ సేఫ్టీ, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, టీనేజ్ గురించి తెలిపారు మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్సురించి ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100/112 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు, సురేష్, మౌనిక మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# గోపాలరావుపేట రైతు వేదికలో 'రైతు నేస్తం'కార్యక్రమం:

(ప్రజా సీమ)

రామడుగు మండలం గోపాల్ రావుపేట రైతు వేదికలో 'రైతు నేస్తం' కార్యక్రమం మరియు కంటిన్జెన్సీ ప్లాన్ (ఆకస్మిక ప్రణాళిక)సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రామడుగు మండల వ్యవసాయ అధికారి ప్రభావతి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఎల్ నినో ప్రభావం వల్ల వచ్చే సమస్యలపై రైతులకు అవగాహన కల్పించారు.భారత వాతావరణ శాఖ వారి సూచన ప్రకారం రాబోయే జూలై,ఆగస్టు,సెప్టెంబర్ మాసాలలో వర్షాలు లేవని తద్వార భూగర్భ జలాలు అడుగంటి పోయే ప్రమాదం ఉందని కావున నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రాంతాల్లో పప్పు ధాన్య పంటలు కంది, పెసర,మినుము పంటలను వచ్చే ఆగస్టు వరకు విత్తు కొని సాగుచేసుకోవాలని వారు తెలిపారు. నూనెగింజలలో నువ్వులు చిరుధాన్యాలైన జొన్నలు,సజ్జలకు నీటి వినియోగం తక్కువ ఉంటుంది కావున వీటి సాగుకు మొగ్గు చూపాలని సూచించారు.నీటిని వృధా చేయకుండా నీటి యాజమాన్య పద్ధతులు పాటించి లభ్యత ఉన్న నీటిని సమర్థవంతంగా వాడుకోవాలని సూచించారు. బోరు బావుల కింద వరి నాట్లు వేయక పోవడం మంచిదని లేని యెడల భూగర్భ జలాలు తగ్గి పంట మధ్యలో నీటి ఎద్దడి ఎక్కువై పంట ఎండిపోయే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారిని ప్రభావతి రైతులకు సూచించారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ ఎడవెల్లి వనజ-నరేందర్ రెడ్డి ఏఈఓ అనంతరాజ్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.





# గోదావరి పుష్కరాలకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు కలెక్టర్ ఇలా త్రిపాఠి

(ప్రజా సీమ)

వచ్చే ఏడాది జూన్, జూలై మాసాలలో జరగనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని విస్తృత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులకు సూచించారు. గోదావరి పుష్కరాలు-2027 ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో కలిసి మంగళవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర కన్సల్టెంట్ కుహూ గుప్తాతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గోదావరి పరీవాహక ప్రాంతాలైన తుంగిని, పోచంపాడ్, తడ్ పాకల్ పుష్కర ప్రదేశాల వద్ద చేపట్టాల్సిన పనులు, కల్పించాల్సిన వసతులపై చర్చించారు. శ్రీరాంసాగర్ రిజర్వాయర్ తో కూడిన పోచంపాడ్ పుష్కరఘాట్ వద్ద పుణ్య స్నానాలు ఆచరించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులతో పాటు వీ.ఐ.పీలు, వీ.వీ.ఐ.పీలు తరలివచ్చే అవకాశాలు ఉన్నందున వాహనాల పార్కింగ్, సరైన రోడ్డు వసతి, అత్యవసర ఎగ్జిట్ వంటి అన్ని వసతులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. తడ్ పాకల్, తుంగిని పుష్కరఘాట్ల వద్ద కూడా అవసరమైన సదుపాయాలు అందుబాటులోకి తేవాలన్నారు. పుష్కర ఘాట్ల వరకు అప్రోచ్ రోడ్లు, పుష్కర ఘాట్ల మరమ్మతులు వంటి పనులను ప్రాధాన్యతాక్రమంలో చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. నిర్దేశిత పుష్కర ఘాట్లను క్షేత్రస్థాయిలో సందర్శించి, ఇప్పటికే ఆమోదం తెలిపిన పనులు వెంటనే ప్రారంభం అయ్యేలా చూడాలని, అవసరమైన కొత్త పనులను గుర్తిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ సూచించారు. సమీక్షా సమావేశంలో పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, ఇరిగేషన్, ఎండోమెంట్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ ఫారాలను బీఎల్వోలకు అప్పగించాలి

## - కమాన్ పూర్ తహసిల్దార్ వాసంతి

(ప్రజా సీమ)

ఓటర్లు తీసుకుపోయిన ఎస్ఐఆర్ ఫారాలను వెంటనే పూర్తి చేసి బీఎల్ఓలకు అప్పగించాలని కమాన్ పూర్ తహసిల్దార్ ముస్త్యాల వాసంతి కోరారు. కమాన్ పూర్ మండలం పెంచికల్పేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఎస్ఐఆర్ హెల్ప్ డెస్క్ ను ఆమే గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘయి భాధ్యతగా తీసుకోవాలని సూచించారు. కాగా గ్రామ సర్పంచ్ పల్లె మాధవి నారాయణ ప్రతి నిత్యం ఎస్ఐఆర్ పై దృష్టి సారించి, పర్యవేక్షణ చేస్తున్నారు. వారి వెంట ఉప సర్పంచ్, పరి శేఖర్, కార్యదర్శి సూది రెడ్డి ప్రవళిక, జిపిఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma